ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
గురువారం 12, సెప్టెంబర్ 2024 16 పేజీలు



# హైడ్రా చూపించి సంక్షేమం మరిచారు

- అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వంలో ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలి

మెదక్ ఎంపీ రఘునందర్‌రావు

16వ పేజీలో...



9 లో..

# సర్వం కోల్పోయాం

నిలువ నీడ లేదు

కట్టుకోవడానికి బట్టలేదు

తినేందుకు తిండి లేదు

రక్షించండి.. మహాప్రభో

కళ్ల ముందే పంట పొలాలు, ఇండ్లు కొట్టుకుపోయాయి

కేంద్ర బృందం ముందు గోడువెళ్లబుచ్చుకున్న వరద బాధితులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

వరదలు బీభత్సాన్ని సృష్టించాయి. పంటలు,ఇంట్లో సామాన్లు, నిత్యావసర సరుకులు కళ్లముందే కొట్టుకుపోయాయి. ఒంటి మీద బట్టలు మినహా మరేమి మిగలకుండా ఇండ్లను వదలి గూడు చెదిరి దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ఆదుకోండి మహాప్రభో అంటూ వరద బాధితులు కేంద్ర బృందం ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు.

# జిల్లా యంత్రాంగం సేవలు.. భేష్



2 లో..

గోదావరి వరదల సమయంలో చక్కని సేవలందించారు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నష్టపోయిన బాధితుల జాబితాను త్వరితగతిన సమర్పించండి

గోదావరి 53 అడుగులు వచ్చినా రోడ్డు ఎక్కకుండా ప్రణాళికలను రూపొందించండి

రామాలయం అభివృద్ధికి త్వరగా భూ సేకరణ చేయండి

రామచంద్రుడు కొలువై ఉన్న భద్రాద్రిని ఎప్పుడు సుందరంగా ఉంచాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పలువురు అధికారుల పనితీరుపై మంత్రి మండిపాటు

భద్రాచలం, ప్రభాతవార్త :

జిల్లా యంత్రాంగం సేవలు భేష్ .. గోదావరి వరదల సమయంలో సమయంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా, ఎప్పటికప్పుడు అప్రమత్తమై మంచి సేవలందించారు అంటూ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గోదావరి వరదలలో చేపట్టిన ఏర్పాట్ల గురించి శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ముందుగా గోదావరి కరకట్ట ప్రాంతంలోని స్లూయిస్ ప్రాంతాలను నూతన కరకట్ట నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి

# కేంద్ర బృందం.. స్కానింగ్



2 లో..



వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన

పర్యటనలో రెండు బృందాలు

ఖమ్మం,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలకు నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో కేంద్ర పరిశీలన బృందం స్కానింగ్ చేయనుంది. ఏ మేరకు ఆస్తి నష్టం, ప్రాణనష్టం, రోడ్లు, నివాస గృహాలు ఇలా అన్ని అంశాలపై కేంద్ర బృందం ప్రత్యక్షంగా పరిశీలించనుంది. బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకోగా నేడు గురువారం కూడా రెండు బృందాలుగా విడిపోయి వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వివిధ శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని పరిశీలకులుగా ఖమ్మం పంపించింది. పటిష్ట బందోబస్తు నడుమ నేడు రాజీవ్‌గృహాకల్ప, బొక్కలగడ్డ, సుందరయ్యనగర్, జలగం నగర్, మోతినగర్, ప్రకాష్‌నగర్, కోట నారాయణపురం, కవిరాజ్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించనున్నారు. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, హైద్రాబాద్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన

# తగ్గుముఖం పట్టిన గోదావరి

రెండవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



16 లో..

## ఆఫ్‌టైప్ బాధిత

# పామాయిల్ రైతుకు .. న్యాయం చేయండి

తక్షణం వారిగోడు వినండి

టిఎస్‌ఎంఐపి పిడి రమణ నివేదిక

ఇక్కడ ప్రధానం

సామరస్య ధోరణిలో పరిహార విషయం ఆలోచించాలి

డైరెక్టర్‌ఆఫ్ హార్టికల్చర్‌కి రాష్ట్ర హైకోర్టు ఆదేశం



8 లో..

# జిల్లా యంత్రాంగం సేవలు భేష్

**(మొదటి పేజీ తరువాయి..)**

రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని కొత్త కరకట్ట నిర్మాణం చేపట్టడంతో భద్రాచలం పట్టణంలో కానీ, చుట్టుపక్కల గ్రామాలలోకి కానీ వరద ముంపు జరగకుండా చేశామని, వచ్చే సంవత్సరానికి పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేసి భవిష్యత్తులో గోదావరి వరదలు ముంపు అనే సమస్య రాకుండా చూస్తామని అన్నారు. గిరిజన గ్రామాలలోని ఆదివాసీ గిరిజనుల కొరకు ముఖ్యంగా విద్యా, వైద్యం, వ్యవసాయంపై అధికారులు దృష్టిపెట్టాలని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబాలకు విద్యా, మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఈ నెలలో అనుకోకుండా వచ్చిన వర్షం వలన గిరిజనుల పంట పొలాలు చాలా వరకు నీట మునిగాయని, మణుగూరులో ఎక్కువ శాతం ఆస్తి నష్టం, ఇండ్లు మునగడం జరిగిందని, అధికారుల చేత పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని, తగిన నివేదికలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని, కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో నివేదికలను సిద్ధంగా ఉంచడం మంచిదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నీట మునిగిన పంట పొలాలకు ఎకరానికి రూ.10వేల చొప్పున తక్షణ సాయం, అలాగే రెండు వేల ఇండ్లు వరద ముంపుకు గురికావడంతో ప్రతి ఇంటికి రూ.16,500ల చొప్పున సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.

వరదల కారణంగా జిల్లాలో పాడైపోయిన భవనాలు ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీర్ల చేత తనిఖీ చేయించి వాటిని కూలగొట్టాలని, అలాగే పంటలు మునిగితే సైంటిస్టుల చేత రైతులకు సలహాలు, సూచనలు అందించి భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన పంటలు వేసుకునేలా చూడాలని, పశువులు, కోళ్ళు, మేకలు, గొర్రెల నష్టం జరిగితే వెంటనే వివరాలు పంపిస్తే వారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. భద్రాచలం డివిజన్‌లో రోడ్డు ఎక్కడైనా డ్యామేజ్ అయితే టెంపరరీ రోడ్లు వేయాలని, మొన్నటి వరదలకు 14 గ్రామాలలో రోడ్లు డ్యామేజ్ అయినందున తగిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు పంపించాలని, అన్ని మండలాల్లోని కల్వర్టులు, బ్రిడ్జిలు, ఫోటోగ్రఫీ చేయించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వరదలు రాకముందే ముందస్తు సమాచారం ఇంద్రావతి, ప్రాణహిత, పేరూరు ద్వారా రిపోర్టు తెలుసుకుని వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టాలని అన్నారు. కొత్తగా నిర్మించిన కరకట్ట పూర్తికాగానే పై భాగంలో గాని కింద భాగంలో గాని ఎక్కడ ఇండ్ల నిర్మాణం చేపట్టకూడదని అన్నారు. వరదల సమయంలో గుండాల మండలం నుంచి వాజేడు భద్రాచలం వరకు ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని తప్పనిసరిగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వరద ముంపు ప్రాంతాల్లోనే కాక అన్ని పీహెచ్‌సీలలో డాక్టర్‌లు అందుబాటులో ఉండాలని, గర్భిణీ స్త్రీలను ముందుగానే దగ్గరలో ఉన్న పీహెచ్‌సీ కేంద్రాలకు తరలించి చికిత్సలు చేయించాలని, సరిపడా మందులు ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సివిల్‌సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ వార్డులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సివిల్ సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచాలని అందరికి రేషన్ సరఫరా కావాలని, డీలర్లు ఎవరైనా తప్పు చేస్తే వారిని తొలగించి మహిళా గ్రూపులకు ఆ బాధ్యత అప్పగించాలని అన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రజలు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సహకరించి ఆస్తులు కాపాడుకుని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. అదేవిధంగా గోదావరి పెరిగే సమయంలో 53 అడుగులు వచ్చినా రోడ్డుపైకి వరద నీరు ఎక్కకుండా రోడ్ల ఎత్తులను పెంచి నిర్మించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

**-రామచంద్రుడు కొలువై ఉన్న భద్రాద్రిని ఎప్పుడు సుందరంగా ఉంచాలి**

సీతమ్మ నడయాడి శ్రీరాముడు కొలువై ఉన్న దేవస్థానం అభివృద్ధికి దేవస్థాన భూములను, ప్రభుత్వ భూములను సర్వే చేసి ప్రతిపాదనలను సమర్పించాలని, పదికాలాల పాటు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. మరలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం వచ్చే నాటికి తగిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా వరదలు రాకముందే మే,జూన్ నెలలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా స్లూయిస్ పాయింట్ దగ్గర శాశ్వత నిర్మాణం చేపట్టి భద్రాచలం పట్టణంలో నీరు నిల్వ లేకుండా నిలువరించాలని, భద్రాచలం పట్టణం నుంచి వాజేడు వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సౌకర్యాలు కల్పించి ఎక్కడ వరదల వలన ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని, గోదావరికి ఇచ్చే భక్తులకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా స్లీవ్స్ పాయింట్ నుంచి ఏర్పాటు చేసిన పైపులు కింద నుంచి వేసి శాశ్వతంగా అమర్చాలని అన్నారు.

పోలవరం ముంపు పేరుతో ఆంధ్రలో కలిసిన 5 గ్రామపంచాయతీలు తెలంగాణలో ఉంటే భద్రాద్రి అభివృద్ధి పరుగులు తీస్తుందని, ఖచ్చితంగా ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. రామచంద్రుడు కొలువై ఉన్న భద్రాద్రిని ఎప్పుడు సుందరంగా ఉంచాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. భద్రాద్రికి వచ్చే భక్తులకు దుర్గంధం వెదజల్లకుండా దేవస్థానం పరిసరాలతో పాటు భద్రాచలం వీధులలో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి తడి, పొడి చెత్తలను వేరు చేయాలని, డంపింగ్‌యార్డ్‌లలో వేయాలని, డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రాచలానికి రాబోయే రోజులలో సర్వ సుందరంగా తీర్చిదిద్ది కీర్తి ప్రతిష్టలు వచ్చేలా చూడాలని గ్రామపంచాయతీ ఈవోను ఆదేశించారు.

**-పలువురు అధికారులపై మంత్రి మండిపాటు**

బుధవారం గోదావరి వరదల సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులపై మండిపడ్డారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారిని గ్రాఫ్ డ్యామేజ్, కుటుంబ నిర్ధారణ సర్వే పూర్తి చేశారా అని అడగగా పొంతన లేని సమాధానం చెప్పడంతో క్రాఫ్ డ్యామేజ్‌కు, కుటుంబనిర్ధారణలకు రెండు, మూడు సార్లు తిరగకుండా ఒకేసారి పనులన్ని పూర్తి చేసి సకాలంలోని నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ డీఈ వరదల సమయంలో తీసుకున్న చర్యలపై వివరణ ఇస్తుండగా మంత్రి ఎస్‌ఈ రాలేదా అని ప్రశ్నించారు. డీఈ సమాధానం ఏమీ చెప్పకపోవడంతో ప్రతి మనిషికి ఏదో ఒక సమస్య వస్తుంటాయని, అటువంటి తరుణంతో అధికారులు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని ఇటువంటి సమీక్షా సమావేశాలకు గైర్హాజరు అవ్వాలని, అలా కాకుండా గైర్హాజరు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మిషన్ భగీరథ డీఈను భద్రాచలం పట్టణంలో ఏ మేరకు,ఎన్ని గంటలు త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని వివరణ అడగగా గంట సమయం పాటు మంచినీటిని పైపుల ద్వారా సరఫరా చేస్తున్నామని సమాధానం ఇవ్వడంతో తలాపునే గోదావరి పెట్టుకుని కేవలం గంట మాత్రమే మంచినీటి సరఫరాను చేయడమేంటని ప్రశ్నించారు. 2000వ సంవత్సరంలో అప్పటి ప్రజలకు అనుగుణంగా మంచినీటి సరఫరా చేసేందుకు ఫిల్టర్ బెడ్స్, బాయిలర్స్‌ను ఏర్పాటు చేశామని, కానీ ఇప్పుడు భద్రాచలంలో ఉన్న జనాభా వేరు అని, అందుకు అనుగుణంగా ప్రజలందరికి మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ఆర్డీవో దామోదర్‌రావు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, సెక్టరల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం స్కానింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

అరవింద్ కుమార్, ఇతర ఉన్నత స్థాయి అధికారులు కేంద్ర పరిశీలన బృందానికి సహాయకులుగా వ్యవహరించనున్నారు. జిల్లాలో ప్రత్యేకంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి కేంద్ర బృందానికి తగిన సలహాలు సూచనలు అందివ్వనున్నారు. ఇప్పటికే వరద నష్టానికి పంటలు తీవ్ర నష్టం వాటిల్లగా వాల్యాతండ వద్ద ఉన్న బ్రిడ్జి ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వరదలకు అపార నష్టాన్ని కనిపించాయి. రోడ్లు, ధ్వంస మయ్యాయి. కాలువలు, వాగులు, వంకలు,చెరువులు పూర్తి స్థాయిలో ధ్వంసం అయ్యాయి. నివాస గృహాల్లోకి భారీగా వరద నీరు రావడంతో దాదాపు 15వేల నివాస గృహాల్లోని విలువైన టివిలు, ఫ్రిడ్జ్‌లు, డబుల్‌కాట్ మంచాలు, ఫ్యాన్లు, దుస్తులు, విలువైన ఆభరణాలు వరద పాలైంది. కట్టుబట్టలే మిగలడంతో ఆయా ప్రాంతాల్లో పర్యటించి బాధితుల నుండి వివరాలు ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోనున్నారు. కేంద్ర బృందం పరిశీలనలో వాస్తవాలను గుర్తించిన అంశాలను ఒక నివేదిక రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించనున్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్రం అంచనా వేయాలని త్వరితగతిన నిధులు బదలాయించేందుకు ఈ బృందం పరిశీలనలో వెల్లడైన వాస్తవాలకు అనుగుణంగా అంచనా వేసి నిధులు మంజూరు చేయనున్నారు. వరద ప్రభావిత బాధితులు గత పదిరోజులుగా కంటిమీద కునుకు లేకుండా గడిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పదివేల పరిహారం కోసం ఎదురుచూస్తునే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం బాధితులు వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద కేంద్ర పరిశీలన బృందం జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటిస్తుండటం కొత్త ఆశలను రేకితిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బృందం తీసుకునే నిర్ణయాలపై ఆశలు పెట్టుకుంది.ఇప్పటికే 5438 కోట్లు ప్రాథమిక అంచనా వేయగా లక్షన్నర ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు. కొన్నిదశల్లో కనీసం రెండువేల కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. మరి కేంద్ర పరిశీలన బృందం పర్యటన అనంతరం ఏ మేంకు నిధులు మంజూరు అవుతాయో వేచి చూడాలి మరి.

## తండ్రి పార్థీవ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత

**సత్తుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** సత్తుపల్లిలోని జలగంనగర్‌కు చెందిన సత్తెనపల్లి వీరభద్రాచారి మృతి చెందగా ఆయన భౌతికకాయాన్ని స్వచ్ఛందంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు డెడ్‌బాడిని ఆయన కూతుళ్ల ఆర్.అరుణకుమారి, ఎస్.సుశీల, ఎ.సుగుణ,భార్య శేషుకుమారి స్వచ్ఛందంగా దానం చేశారు. తన తండ్రి భౌతికకాయాన్ని కాల్చిన లేదా పూడ్చిన ప్రయోజనం లేదని భావించి వైద్య విద్యార్థులకు ఎంతో వెలుగునింపే ప్రయోగశాలకు ఇస్తే సమాజానికి ప్రయోజనం చేకూరుతుందని భావించి ప్రభుత్వ మెడికల్ కాలేజి ఎకానమీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ దాసరి చంద్ర ప్రియ, డాక్టర్ ఆశోక్ అప్పగించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఖమ్మం నేత్ర నిధి బృందం చిలుకపాటి హన్మంతరావు, పగడాల నాగేశ్వరరావు, హరిప్రసాద్, ప్రవీణ్, నాగేశ్వరరావు తదితరులు



వీరభద్రచారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఇందుకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపి సహకరించిన సత్తుపల్లి లయన్స్‌క్లబ్ నిర్వాహకులు దార కృష్ణారావు, పెనుగొండ రమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముగ్గురు కూతుళ్ల, భార్య స్వచ్ఛందంగా తండ్రి పార్థీవదేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

## నడికుడి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో నడికుడి గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం జరిగిన హెల్త్ క్యాంపులో వైద్యాధికారి సుభాష్ ప్రజలతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జ్వర పీడితులను రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా నడికుడి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాంగింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపురం వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్‌లులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిదిలో ఆర్‌జెసి కృష్ణ ప్రత్యేక పూజలు

**ఖమ్మం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఖమ్మంలోని శివాలయం సెంటర్‌లో ఏర్పాటు చేసిన 32 అడుగుల మట్టి గణనాధుని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్



ఆర్‌జెసి కృష్ణ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. బొజ్జగణపయ్య వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని జిల్లా రైతాంగం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని పాడిపంటలు, సమృద్ధిగా పండాలని వరద బాధితులను ఆశ్వీర్వదించాలని ఆకాంక్షిస్తూ గణనాధున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయికిరణ్, గోపి, త్రిలోక్ పృధ్వి, విజయ్, ఆనంద్ పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో విరాళాలు సేకరించిన పంచాయితీ కార్యదర్శి

తల్లాడ, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త
మున్నేరు నది పొంగటం వలన ఖమ్మంలో నిరాశ్రయులైన వరద



బాధితుల కోసం మండల పరిధిలోని అన్నారుగూడెం సెక్రటరి పి. వేణు బుధవారం విరాళాలను సేకరించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాధితుల సహాయార్ధం విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుండి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గోగుల రాఘవ, పంచాయితీ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోన్నత పోరాటం

### తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభంలో

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి

బోనకల్, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను బుధవారం ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి



నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూస్వాముల దౌర్జన్యాలను నిరసిస్తూ తెలంగాణ ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాలు భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కమ్యూనిస్టుల నాయకత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, పేదలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూముల్ని పేదలు భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రావెళ్ల జానకిరామయ్య నాయకత్వంలో ముష్టికుంట్ల గ్రామంలో పాల్గొన్న ఆనాటి యువకులు బోళ్ల లక్ష్మయ్య, పిల్లమర్రి లక్ష్మి నారాయణ, చల్లి వీరాస్వామి, ఆకెన వెంకట్రాములు, దారగాని వెంకటేశ్వర్లు పోరాటాలను నేటి యువతకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, గుంపుల జయరాజు, బొద్దుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దారగాని కృష్ణమూర్తి, దుగ్గి వెంకటేశ్వర్లు, సుగంధం వెంకట నారాయణ, టిడిపి నాయకులు బంధం రంగయ్య, ఎఐవైఎఫ్ మండల నాయకులు యంగల గిరి, వెంగళ సాగర్, గ్రామస్తులు షేక్ హమీ సాహెబ్, దుగ్గి రామారావు, షేక్ జానిమియా, షేక్ ఉర్దూభ్బాహెబ్, షేక్ మీరా సాహెబ్ పాల్గొన్నారు.

## వెంగళరాయసాగర్ కుడి కాలువకు భారీ గండి

### - వృదాగా పోతున్న నీరు

చంద్రుగొండ, సెప్టెంబర్ 11 - (ప్రభాతవార్త:
చంద్రుగొండ మండలం సీతాయిగూడెం దామరచర్ల గ్రామాల మధ్య ఉన్న వెంగళరాయ ప్రాజెక్టు కుడి కాలువకు బుధవారం భారీగా గండి పడి నీళ్లు వృదాగా పోతున్నాయి. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పై నుంచి వచ్చిన వరదనీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. ప్రాజెక్టు అలుగు



ధ్వంసమైన విషయం తెలిసిందే. అలుగు ధ్వంసం కాగా పక్క నుంచి కుడి కాలువకు నీళ్లు వచ్చే ప్రాంతంలో భారీగా కోతకు గురికావడంతో భారీగా గండి పడి నీళ్లు వృధాగా పోతున్నాయి. గండి పూడ్చకుంటే కుడి కాలువ నుంచి నీళ్లు మొత్తం కొట్టుకుపోయి మహనమద్‌నగర్, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన 1100 ఎకరాలకు నీళ్లు అందే పరిస్థితి లేకుండా పోతుందని ఐబీ అధికారులకు సమాచారం అందించారు. ఐబీ ఈఈ అర్జున్, డీఈ కృష్ణ శంకర్, ఏఈలు ఆ ప్రదేశానికి చేరుకొని నీటి ఉధృతి బాగాఉండటంతో గండి పూడ్చే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. ప్రాజెక్టులో రెండు అడుగుల నీళ్లు తగ్గితే గండి పూడుసానతమని ఐబీ ఈఈ అర్జున్‌చెప్పారు. ప్రాజెక్టు పరిధిలో 2200 ఎకరాల మేరకు ఆయకట్టు భూమి ఉంది. అలుగు ధ్వంసమైనప్పటి నుంచి కేవలం రెండు వేల ఎకరాల వరకు మాత్రమే నీళ్లందుతున్నాయి.



**- ఈ గండి పూడ్చే ప్రయత్నం చేస్తున్నాం : ఐబీ ఈఈ అర్జున్**

వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు నీళ్లు వచ్చే ప్రాంతంలో భారీగా గండి ఏర్పడిది. పేడ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. నీటి ఉధృతి బాగా ఉండటంతో వీలు పడటం లేదు. ఉధృతితో పాటు నీటి ప్రవాహం తగ్గిన తర్వాత వెంటనే గండిని పూడ్చేస్తాం. రైతులు ఇబ్బంది పడొద్దు. ఫ్లెడ్ డ్యామేజ్ గ్రాంట్‌తో తక్షణమే గండి పూడ్చే పనులు చేపడతాం.

**- వెంగళరాయసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**

వెంగళరాయ ప్రాజెక్టుని మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. కుడి కాలువకు గండిపడ్డ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తెలియజేశామన్నారు. అధికారులతో మాట్లాడి గండి పూడ్చించే ప్రయత్నాలు చేసానతరని, కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్యా నాయక్, శేఖర్, భద్రయ్య, ఫజల్ బక్షా, నాగరాజు, రామారావులు తెలిపారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఏడుకొండలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 11 - (ప్రభాతవార్త:
జిల్లాలో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం ఇల్లెందు అతిథి గృహంలో చంద్రుగొండ కాంగ్రెస్ యువ నాయకుడు, సివిల్ స్పెషల్ క్లాస్ కాంట్రాక్టు ఉప్పతల ఏడుకొండలు మర్యాద పూర్వకంగా కలిశారు. మండల అభివృద్దిపై పనులపై ఆయనకు వివరించారు. ముందుగా మీ మండలం ఎలా ఉంది, మండల నాయకులు అందరూ బాగున్నారా అంటూ మండల అభివృద్దిలో భాగంగా వెంగళరావు ప్రాజెక్టుకు అలుగు మరమ్మతులకు గాను రూ.34 కోట్లు నిధులు మంజూరు చేయడమైందని, త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి చెప్పడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.



## నేరాలు-దారుణాలు

## పేకాట శిబిరం పై దాడి

### 5గురిపై కేసు నమోదు

### టూ వీలర్‌లు, రూ. 1650 నగదు, 3సెల్ ఫోన్‌లు స్వాధీనం

కారేపల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త :
పేకాట శిబిరం పై దాడి చేసి 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్ రాజారామ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సాయంత్రం ఆయన మాట్లాడుతూ.... విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని గాదెపాడు శివారులో కొందరకు వ్యక్తులు పేకాట న ఆడుతున్నారనే సమాచారం మేరకు గాదెపాడు స్మశాన వాటిక యందు సాయంత్రం 5గంటలకు దాడి చేయగా 5గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని తెలిపారు. వారిని పట్టుకొని, వారి దగ్గర 2ద్విచక్ర వాహనాలు, రూ. 1650లు నగదు, 3 సెల్ ఫోన్‌లు, కార్డ్సులను సీజ్ చేశామన్నారు. కేశగాని అనిల్, కేశగాని అశోక్, కేదాశ వెంకన్న, నూనావత్ బిక్కులాల్, రవి అనే 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనని ఎస్ఐ పేర్కొన్నారు.

## మండలంలో దొంగల హాల్‌చల్

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త:
అశ్వారావుపేట మండలంలో బుధవారం తెల్లవారుజామున దోపిడి



దొంగలు హల్‌చల్ చేశారు. మండలంలోని నారంవారిగూడెం కాలనీలో తుమ్మలపల్లి సూరిబాబుని తెల్లవారుజామున సమయంలో వ్యక్తులు దాడి చేసి ఆయన మెడలో ఉన్న సుమారు 4 కాసుల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిపోయారు. దొంగలు కొట్టి ఎత్తుకెళ్ళడంతో సూరిబాబుకి తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబీకులు అతన్ని వైద్యశాలకు తరలించారు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 4గురు పేకాటరాయళ్ళ అరెస్ట్

నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త:
చెరువుమాధారం గ్రామంలో బుధవారం పేకాట స్తావరం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి నలుగురు పేకాటరాయళ్ళను అరెస్టు చేసారు. సదరు పేకాటరాయళ్ళ వద్ద నుంచి రూ.7,290లు నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు. నలుగురు పేకాటరాయళ్ళ పైన కేసు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ తెలిపారు.

## అదనపు కట్నం వేదింపుల కేసులో భర్తకు జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 11 - (ప్రభాతవార్త:
అదనపు కట్నం వేదింపుల కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివనాయక్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండాకు చెందిన విజయకు అదే గ్రామానికి చెందిన భూక్యా బాలుతో తల్లిదండ్రులు, పెద్దలు వివాహం జరిపించారు. వారి సంసార జీవితంలో ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్ల నుంచి అదనపు కట్నం కోసం, భర్త , అత్తమామలు, వారి బంధువులు అందరూ విజయను వేదింపులకు గురి చేసేవారు. దీంతో పాటు తన భర్త అయిన బాలు అదే గ్రామంలో వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఆమెను రెండో పెళ్లి చేసుకుంటానని తనను చిత్రహింసలకు గురిచేసి2012 అక్టోబర్ 31న ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. దీంతో ఆమె అప్పటి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై రామలక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో బాలుకు ఆరు నెలలు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు.






## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత రమాదేవిని అభినందించిన ఎమ్మెల్యే

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయులగా అవార్డు గ్రహీత దల్లి రమాదేవిని బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి.నవాబ్, ఉప్పాడ ప్రసాద్ రెడ్డి, యడమకంటి రోషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో పీపీటీసీలకు దరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పిపిటీసీ కౌన్సిలర్ ఉద్యోగ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీపీటీసీ సెంటర్‌లో కాంట్రాక్టు ప్రాదిపదికన ఒక పీపీటీసీ కౌన్సిలర్ పోస్ట్ భర్తీ చేస్తామన్నారు. డిగ్రీ, పీజీ యందు సోషియాలజీ, సైకాలజీ, సోషల్ వర్క్, అంత్రోపాలజీ, హ్యూమన్ డెవలప్మెంట్, నర్సింగ్(కౌన్సెలింగ్‌లో మూడు సంవత్సరాల అనుభవం) పూర్తి చేసిన వారు అర్హులన్నారు. అర్హత కలిగి హెచ్ఐవి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా(పనిదినాలలో) ఏఆర్టీ సెంటర్, రూమ్ నెంబర్లు 39లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వివరాలకు 9963130775 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## బల్లా సాయికుమార్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం యువకుడు, కార్మిక నాయకుడు బల్లా సాయికుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కహల్ చిన్నారుల ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు సాయికుమార్ స్నేహితులు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ .. సాయికుమార్ భౌతికంగా మా మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పుడూ మా వెంటే ఉంటాయని, సాయికుమార్ మృతిచెందిన విషయాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు. చిన్న వయస్సులో మృతిచెందడం ఆ కుటుంబసభ్యులకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో అకోజు సునీల్‌కుమార్, నాగరాజు, అనిల్, గఫార్, సాయి, కొల్లిపాక శివ, దానియేలు ప్రదీప్, బాబీ, గణేష్, ప్రభు, రామకృష్ణ, నాని, తదితరులు ఉన్నారు.



## డాక్టర్ డిఎస్ కుమార్ సేవలు మరువలేనివి

**-డిఎస్ కుమార్‌ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని**

**-ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

*చర్ల ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన భారీ వర్షాల, వరదల నేపథ్యంలో ఖమ్మం వరద బాధితుల సహాయార్థం స్థానిక రాహుల్ విజ్ఞాన విద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఇటు వైద్య రంగంలోనూ అటు విద్యారంగంలోనే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న డీఎస్ కుమార్‌ని అభినందిస్తూ వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే పాఠశాలకు అతిథులుగా విచ్చేసిన తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్యలు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం సీనియర్ అధ్యాపకులు వారిని సన్మానించారు. అనంతరం అధ్యాపక బృందం వెంకట్రావు చేతుల మీదుగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌కు రూ.లక్ష విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ ఎంవిఎల్ నరసింహారావు, సీనియర్ ఉపాధ్యాయులు జీపీ రామారావు, బి.క్రాంతికుమార్, బోసు బాబు, ప్రదీప్ కుమార్, సునీత, ఉస్మాన్, పద్మ, రమాదేవి, చైతన్యశ్రీ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు ఆదిత్యఓం విజయాన్ని కోరుతూ ఆదివాసీ గ్రామాలు తీర్మాణం

**-దత్తత గ్రామాల్లో ర్యాలీ నిర్వహించిన ప్రజలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

సినీనటుడు ఆదిత్య ఓం బిగ్‌బాస్‌లో ఎంపికైన సందర్భంగా అతని విజయాన్ని కోరుతూ దుమ్ముగూడెం మండలంలోని ఆదిత్యఓం దత్తత తీసుకుని ఆదివాసీ గ్రామాల ప్రజలు బుధవారం సమావేశమై ఒక తీర్మాణం చేశారు. దుమ్ముగూడెం మండలంలోని చెరుపల్లి గ్రామంతో పాటు కొత్తపల్లి, చుట్టుపక్కల గ్రామాలను సినీ నటుడు ఆదిత్యఓం గత 10 సంవత్సరాలుగా దత్తత తీసుకుని అనేక సంఘ సేవా కార్యక్రమాలను చెరుపల్లి గ్రామస్తులు ప్రముఖ సినీ నిర్మాత దర్శకుడు, పాకాలపాటి విజయవర్మ స్నేహితుడు అయిన సినీ నటుడు ఆదిత్య ఓం గత పది సంవత్సరాలుగా ఆ గ్రామాల్లో ఆదివాసీ ప్రజల కోసం గ్రంధాలయం, అంబులెన్స్, రగ్గులు పంపిణీ, సోలార్ లైట్ల పంపిణీ, క్రీడాకారులకు ప్రోత్సాహం, విద్యార్థులకు ల్యాబ్‌ట్యాప్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ తనకు తోచిన సహాయాన్ని ఆయా గ్రామాల ప్రజలకు అందిస్తున్నాడు. ఇటీవల బిగ్‌బాస్ ప్రోగ్రాంలో ఆదిత్యఓం ఎంపిక అవ్వడం పట్ల ఆ గ్రామా లప్రజలు హర్షం ప్రకటించారు. ఇదిలా ఉండగా కొత్తపల్లి గ్రామంలో ప్రజలు ర్యాలీ నిర్వహించి, ఒక సమావేశాన్ని నిర్వహించారు. బిగ్‌బాస్‌లో ఆదిత్యఓం విజయం సాదించేలా గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలు సహకరించాలని, డిస్నీ హాట్‌స్టార్ డౌన్‌లోడ్ చేసి ఓటు వేయడం ద్వారా ఆదిత్యఓం గెలుపుకు కృషి గెలుపుకు కృషి చేద్దామని వారు తీర్మానించారు. గిరిజన ప్రాంత ప్రజలకు ఆదిత్యఓం మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత, దర్శకుడు, పాకాలపాటి విజయవర్మ, కొత్తపల్లి మాజీ సర్పంచ్ గుండి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చంద్రయ్య, గ్రామపెద్దలు వెంకన్నరాజు, ముర్రం వీరభద్రం, కణితి మధు, హరి, కోటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి, కణితి ముత్తయ్య, కల్లూరి కొర్రాజు, పలువురు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపైకి వచ్చిన గోదావరి వరద నీరు

**-కొన్ని గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపైకి గోదావరి వరద నీరు చేరింది. దీంతో ఆ రహదారిపై కొన్ని గంటల సేపు రాకపోకలు నిలిచిపోయాయి. తూరుబాక బ్రిడ్జి సమీపంలో ప్రధాన రహదారిపైకి గోదావరి బ్యాక్ వాటర్ చేరుకోవడంతో ప్రధాన రహదారిపై సుమారు నడుంలోతు చేరాయి. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యి అటువైపు వాహనాలు వెళ్లకుండా నిలుపుదల చేశారు. కొన్ని గంటల తరువాత గోదావరి తగ్గుముఖం పట్టడంతో రహదారిపైకి చేరిన వరద నీరు క్రమేపీ తగ్గింది. దీంతో వాహనాల రాకపోకలు పునఃరుద్ధరణ అయ్యాయి.

**-కృంగిన కల్వర్టుకు మరమ్మత్తులు చేపట్టాలి**

తూరుబాక గ్రామసమీపంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరి కృంగిపోవడంతో ఆ ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ప్రధాన రహదారిపైకి వెళ్లే వాహనదారులు కల్వర్టు కృంగడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రమాదాలు చోటుచేసుకోకుండా నివారించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా వీడ్కోలు సన్మానం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మొరంపల్లి బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తూ ఇటీవల బదిలీపై మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయానికి వెళ్లిన పాపయ్యకు ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. బుధవారం బంజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సన్మాన గ్రహీత పాపన్నకు పట్టాభిషేకం జరిపి, పిల్లల నుంచి పెద్దల వరకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గన్న మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ.. పాఠశాలలో అటెండర్‌గా పనిచేసిన పాపయ్య సుదీర్ఘ కాలం 34 సంవత్సరాలు పనిచేసి ఎలాంటి మచ్చ లేకుండా బదిలీపై వెళ్లగం గొప్ప వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, రిటైర్మెంట్ ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, పత్రిక విలేఖరి జక్కిరెడ్డి మల్లారెడ్డి, పూర్వ విద్యార్థి చేయూత ట్రస్ట్ మెంబర్ హనీఫ్, గాది నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పోత్ర పోషించాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని వివిధ గణేష్ మండపాలు ఏర్పాటు చేసిన బాల యూత్, పవర్ బాయ్స్, సుభాష్‌నగర్ యూత్, జగదీష్ కాలనీ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, మండల పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్‌లు సందర్శించారు. మండపాల్లో కొలువై ఉన్న విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని కమిటీ నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, బాబీ, మారెడ్డి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డుకాకూడదు...: కోనేరు పూర్ణచందర్‌రావు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
చదువుకు పేదరికం అడ్డుకాకూడదని సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ కోనేరు పూర్ణచందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని బాబూక్యాంప్:లో ఉంటున్న కొర్లపాటి శైలజ కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనే తపనతో చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భర్తలేకపోయినా తను బాధ్యత



తీసుకొని చదివిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రెండవ కుమార్తె పాల్వంచలోని అనుబోస్‌లో డిప్లమా మూడో సంవత్సరం చదువుతోంది. ప్రస్తుతం బస్ ఛార్జీలు, చదువుకోవడానికి బుక్స్, మెటీరియల్స్ లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న ఆయన రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, కోనేరు ట్రస్టు ప్రతినిధులు, రమేష్‌చంద్, మన్నెం జోహార్‌రెడ్డి, బాలు పాల్గొన్నారు.

## సెంట్రల్ నోటరీ నోటిఫికేషన్ విడుదలకు కృషి చేయాలి

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
న్యాయవాదులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సెంట్రల్ నోటరీ నోటిఫికేషన్‌ను విడుదల చేయించాలని న్యాయవాదులు కోరారు. ఈ మేరకు



బుధవారం జిల్లాకు వచ్చిన బీజేపీ మెదక్ జిల్లా ఎంపీ రఘునందర్‌రావును న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. అడ్వకేట్ రక్షణ చట్టం కోసం, పార్లమెంట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్లు గురించి మాట్లాడాలని వారు కోరారు. ఈ విషయాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ కన్వీనర్ కాసాని రమేష్, పిల్లి వేణువాసరావు, కొప్పాడ మురళి, శ్రీరాముల రవి, మేకల దేవేందర్, రామారావు, వడ్లకొండ హరిప్రసాద్, వీరమధుసూధన్, విఠల్ పాల్గొన్నారు.

## కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
సింగరేని సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరి కాపు కృష్ణ, కూసన వీరభద్రంలు డిమాండ్ చేశారు. రామవరంలోని పార్టీ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు కూడా లాభాలు ఎంత వచ్చాయనేవి ప్రకటించలేదని, వెంటనే 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పోస్టల్ కార్డుని సీఎంకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, వసికర్ల కిరణ్, విజయకుమార్‌లు పాల్గొన్నారు.



## డబ్ల్యూబీజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

### - ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత ముందుండటం అభినందనీయ: కోనేరు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
డబ్ల్యూబీజీ యూత్ ఆధ్వర్యంలో రైటర్‌బస్తీ గొల్లగూడెంలోని త్రిమాత ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా



మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నేత కోనేరు సత్యనారాయణ, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు



సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక పూట అయిన ఇతరులు, పేదల ఆకలీ తీర్చినవారమవుతామని అన్నారు. అందరూ భాగస్వాములు అయి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగా సీతారాములు, ఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, రాంబాబు, మసూద్, రావి రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, మతిన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సామాగ్రి పంపిణీకి టెండర్లు పిలిచారా.?

### - కమిషనర్ స్పష్టం చేయాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*



మున్సిపల్ కార్మికుల సామాగ్రి పంపిణీకి టెండర్లు పిలిచారా.? నిబంధనలు పాటించారా లేదా.? మున్సిపాలిటీలో అనేక వస్తువుల కొనుగోలుకు టెండర్లు లేకుండా గోల్‌మాల్ గోవింద చేస్తున్నారా. ఈ విషయాలపై కమిషనర్ స్పష్టత ఇవ్వాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్స్ ఇతర రక్షణ సామాగ్రి లేటుగా అయిన వర్షాకాలం ముగుస్తున్నప్పటికీ పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. మున్సిపాలిటీలో ఓపెన్ టెండర్లు పిలవకుండా అనేక వస్తువుల కొనుగోలు చేస్తూ గోల్‌మాల్ గోవిందానికి పాల్ప డుతున్నారని, మరో రెండు మూడు నెలలు పాలకవర్గం ఉంటుందని ఈ కాలంలో మరింత ప్రజలు పనితీరును పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు, రేపు మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు 68వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఈ నెల 12, 13 తేదీల్లో జూలూరుపాడు హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు క్రీడల కన్వీనర్, హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీన అండర్ 14, అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని, 13వ తేదీన అండర్ 14, అండర్ 17 బాలికలకు పోటీలు ఉంటాయని చెప్పారు.




## రెస్క్యూస్టేషన్‌లోని క్వార్టర్లను ఖాళీ చేయించకుండా ఆపండి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఏరియాలోని రెస్క్యూ స్టేషన్ పరిధిలో ఉన్న క్వార్టర్లను ఖాళీ చేయాలన్న యాజమాన్యం ఆలోచనను వెంటనే విరమిం చుకుఓవాలని, క్వార్టర్లను కాళీ చేయించకుండా ఆపాలని ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను రెస్క్యూ మెంబర్లు కోరారు. తామంతా గత



25-30 సంవత్సరాలుగా రెస్క్యూ స్టేషన్ పరిధిలో ఉంటున్నామని, మేమందరం సింగరేణి సంస్థలో బయట అత్యవసర సమయాల్లో రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొని సింగరేణి, ప్రైవేట్ ఆస్తులను, ఎంతో మంది ప్రాణాలను కాపాడగలిగామని అన్నారు. తాజాగా ఏరియా జీఎం కార్యాలయం రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నిర్మించడం అది సరిపోదని రెస్క్యూసేఉ్టషన్ బిల్డింగ్ పీవీకే 5లో రూ.20 లక్షలు వెచ్చించి రెనోవేషన్ చేయించడం జరిగింది. అయితే తాము ఇక్కడి నుంచిఎటూ వెళ్లమని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాసింగ్, పెద్దలు, నరసింహారావు, శ్రీనివాస్, నరేష్, నగేష్, సాయి, సందీప్, జోసెఫ్, కిషోర్, సత్యనారాయణ, సుశీల్, కొమరయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

### - నాయకులగూడెంలో విలీన దినోత్సవం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*
నైజా నిరంకుశ పాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయా దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్థూపం వద్ద వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. తొలుత ఎర్రజెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. నాటి మహత్తర పోరాటాన్ని బీజేపీ హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లీం రాజైన హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లీంను ఊచకోతకు గురి చేశారని, తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కంచర్ల జమలయ్యలు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ గోశాల నుంచి అక్రమంగా గోవుల రవాణా

**- ఎవరికీ తెలియకుండా కబేళాకు తరలింపు**

**- మినీ వ్యాన్ డ్రైవర్‌ను పట్టుకున్న బీజేపీ నాయకులు**

**- కేసు నమోదు చేసిన ఎస్సై సుమన్**

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: పాల్వంచ మంచికంటినగర్‌లోని అన్నపూర్ణ గోశాల గురించి అందరికీ తెలుసు... అంటే అక్కడ గోవులను రక్షిస్తూ వాటి ఆలనా పాలనా చూస్తుంటారు... కొంతమంది దాతలు గోవాలకు కావాల్సిన గడ్డి, ఇతర వస్తువులను అందిస్తుంటారు. అదే విధంగా ఎక్కడైనా పోలీసుల దాడుల్లో



పట్టుబడే గోవులను కూడా ఈ గోశాలకు అప్పగిస్తారు. అయితే అసలు ఇప్పటి వరకు గోశాల గురించి తెలియని ఒక విషయం బయట పడింది. అందరూ షాక్ అయ్యారు. అన్నపూర్ణ గోశాల నుంచి అక్రమంగా గోవులను తరలిస్తున్న మినీ వ్యాన్‌ను పాల్వంచ బీజేపీ నాయకులు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, ఓబీసీ



మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శివా నాయక్, రాపాక రమేష్, వంశీ, ప్రతాప్‌లు కలిసి అడ్డుకున్నారు. సుమారు పది గోవులను విచక్షణా రహితంగా కాళ్లను, మెడను గట్టిగా కట్టేసి పడేశారు. అతి క్రూరంగా కట్టి తరలిస్తున్నట్లు గమనించి మినీ వ్యాన్ డ్రైవర్‌ను ప్రశ్నించగా కబేళాకు తరలిస్తున్నట్లు చెప్పాడు. ఇది విన్న వారంతా షాక్ అయి వెంటనే పాల్వంచ పట్టణ ఎస్సై సుమన్‌కు సమాచారం అందించారు. ఆయన హుటాహుటిన అక్కడికి చేరుకొని వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వ్యాన్‌తో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. వెంటనే స్పందించిన ఎస్సైకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ముగ్గురు మిత్రులు

**- వరద వల్ల నష్టపోయిన 60 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ**

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: గత కొన్ని రోజుల నుంచి కురిసిన వర్షాలకు మండల పరిధిలోని ఉల్వనూరు గ్రామంలోని 60 కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లలోకి వరదనీరు చేరి ఇంట్లోని సరుకులు, గ్యాస్, బట్టలు అన్ని కొట్టుకుపోయాయి. ఈ సంఘటన తెలుసుకున్న పాల్వంచకు చెందిన ముగ్గురు మిత్రులు సందీప్, నజీర్, మహేష్ వృత్తి రీత్యా విలేఖరులుగా పనిచేస్తున్నారు. గ్రామంలో జరిగిన సంఘటనను తెలుసుకున్న వీరు కొందరి మిత్రులు శ్రేయోభిలాషుల ద్వారా గ్రామానికి ఏదైనా ఒకటి చేయాలన్న సంకల్పంతో గ్రామంలో నివసిస్తున్న 60 కుటుంబాలకు 10 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రవి అబ్బురాం, భద్రం, మోటా జగదీషన, ఎన్డీ నేత నిమ్మల రాంబాబులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనే ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కారం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పరిష్కారం అవుతాయని డీసీఎంఎస్ చైర్మన్



కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా 197 మంది ఆర్టిజన్ కార్మికులను, కేటీపీఎస్‌లోని 13 మంది కార్మికులను బదిలీ చేయడం జరిగింది. వారంతా ఇప్పటి కాంగ్రెస్ నిర్ణయాన్ని హర్షిస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ హెచ్ 82 యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావును కలిసి శాలువతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. యూనియన్ జెన్కో కార్యదర్శి ఆవుల కృష్ణారెడ్డి, జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి హనుమంతరావు, వెంపటి అనీల్, మహేశ్వరం శ్రీనివాసరావు, పోల్కంపల్లి సాంబశివరావు, సయ్యద్ జిలాని, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- అన్ని దానాల్లోకల్లా అన్నదానం మిన్న : కొత్వాల**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: ఆదిదేవుడు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని




డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవ మంటపంలో జరిగిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. కొండం వెంకన్న, నిర్వాహకులు తోట కృష్ణారెడ్డి, బత్తిని సతీష్, పాంటీని నరేష్‌లు పాల్గొన్నారు.

## చిరుధాన్య ఆహారంతో మంచి ఆరోగ్యం

టేకులపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : పిల్లలకు తల్లులకు చిరుధాన్యంతో చేసిన ఆహార పదార్థాలతో మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని సిడిపిఓ తార అన్నారు. టేకులపల్లి మండలంలో గంగారం, బొమ్మనపల్లి, టేకులపల్లి అంగన్వాడి సెక్టార్ పరిధి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లులకు ఆహార పదార్థాలలో చిరుధాన్యాలతో కూడుకున్న ఆహారంతో మంచి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అనురాధ, లక్ష్మి, యశోద, నిర్మల అంగన్వాడీ టీచర్లు పెద్దలు పాల్గొన్నారు.






## సీజనల్ వ్యాధులపై కళాజాత

ములకలపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: మండల కేంద్రం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సీజనల్ వ్యాధులపై కళాజాత కార్యక్రమం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఈ కళాజాత జరిగింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి అందరూ జాగ్రత్తగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కళాకారులు తమ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సాయి దీపక్ రెడ్డి, హెల్త్ కమ్యూనిటి ఆఫీసర్ సీత, సారధి, కళాకారుల టీం లీడర్ బాలు, కాంపల్లి, అలవాల కృపానందం, షేక్ మూసా, దప్పు నరేంద్ర కుమారి, స్నేహ, నీలా, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లోరిగూడెం శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని బొల్లోరిగూడెంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మంటపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఆ ప్రాంతానికి సంబంధించిన యువకులంతా కలిసి మొదటిసారిగా బొల్లోరిగూడెంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపు కుంటున్నారు. చవితి పండుగ ఉత్సవాలు కనుమరుగు కాకుండా ఉండేందుకు యువత చేస్తున్న కృషికి వారి తల్లిదండ్రులు, బంధు మిత్రులు, స్నేహితులు ఇరుగుపొరుగు వారు



అందిస్తున్న సహాయ సహకారాలతో శివాజీ యూత్ ఆధ్వర్యంలోఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పీవో పీకి వ్యతిరేకంగా వీరంతా మట్టి గణనాథున్ని ఏర్పాటు చేయడం ఇక్కడ ప్రత్యేకతను సంతరించుకుంది. తొలిసారిగా ఏర్పాటు చేసినా కానీ అందరికీ ఆదర్శంగా ఉండటంతో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ నిర్వాహకులు రుషిక్, ముద్దా హేమశంకర్, నితిన్‌రెడ్డి, పూర్ణ, కౌశిక్, పవన్, నేమిత్, బాదల్, దుర్గ, పిరమిడ్ నిర్వాహకులు సూర ఎపలిన హనుమంతరావు, ముద్దా అపర్ణ, పట్టణ ప్రముఖులు కొప్పరపు సత్యానారాయణ, రాము, అనసూయ, సతీష్, ఉమా పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*ఎర్రుపాలెం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండలంలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు



వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.7,38,500చెక్కులను ఎర్రుపాలెం, తక్కెళ్లపాడు, రేమిడిచర్ల, పెగళ్లపాడు, మీనవోలు, జమలాపురం, మాముమారు, ఇనగాలి, చొప్పకట్లపాలెం, బుచ్చిరెడ్డిపాలెం, భీమవరం గ్రామాలకు చెందిన 25మంది బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకుడు శీలం ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, సీనియర్ నాయకుడు అనుమోలు వెంకటకృష్ణారావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్.జానీబాషా, సొసైటీ వైస్‌చైర్మన్ కడియం శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, టౌన్ అధ్యక్షుడు షేక్.ఇస్మాయిల్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కంచర్ల వెంకటనర్సయ్య, గూడేటి బాబూరావు, సగ్గుర్తి వెంకటనారాయణ, నన్నపనేని రామారావు, సగ్గుర్తి ముత్యాలరావు, పురుషోత్తంరాజు, వెంకట్రామిరెడ్డి, మహిళ నాయకురాలు టి.సరోజిని పాల్గొన్నారు.

## పేదప్రజలకు అండగా సీపీఎం పార్టీ

*ఎర్రుపాలెం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

పేద ప్రజలకు సీపీఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆపార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో గ్రామశాఖ మహాసభలను




ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకుడు కోలా రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభల్లో ఆయన మాట్లాడుతూ వరద ముంపుకు మునిగిపోయిన పంటపొలాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని, షరతులు లేకుండా రైతు రుణమాఫీని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వరదలకు ఇళ్లు నీటమునిగి సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఆర్థికసాయం అందించాలని, పడిపోయిన ఇళ్లకు కొత్తగా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ అండగా ఉండి పోరాటాలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే వరకు సీపీఎం పార్టీ పోరాటాలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా చిత్తారు కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ వెంకటరామయ్య, కోలా నాగేశ్వరరావు, కోలా రాజు, కోట మధురాజ, కోలా వీరవెంకయ్య, వేణు, ఎడ్ల సంగయ్య, కృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.



## వరద బాధితులకు విరాళాల సేకరణ

*మధిరరూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

ఖమ్మంలోని మున్నేరు వరద బాధితుల సహాయార్థం చేపట్టిన నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో కార్యదర్శి ఐలూరి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖమ్మంలో వరద ముంపుకు గురైన బాధితుల కోసం



విరాళాలను సేకరించారు. నిత్యావసర వస్తువులు, పాత దుస్తులు, ఆర్థిక సహాయాన్ని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సేకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నం వరలక్ష్మీ, సామినేని సంధ్య, గ్రామదీపిక దురిశాల కల్యాణి, గ్రామస్థులు మాదాల రామారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, గడ్డం శ్రీనివాసరావు, చిలువేరు శాంతయ్య, గొర్రెముచ్చు విజయరావు, ధనిశెట్టి భాస్కర్‌రావు, శీలం దుర్గారెడ్డి, మాదాల నర్సింహారావు, దురిశాల వెంకటేశ్వరరావు, తంబాల కొండ, సాదం రాంబాబు, గొట్టం వెంకటేశ్వర్లు, రెంటపల్లి కోటయ్య, పుల్లయ్య, ముదిగొండ వెంకటనారాయణ, చీదిరాల నాగేశ్వరరావు, కంచర్ల శాంతయ్య, సుంకర రామారావు, కందుల సురేష్ పాల్గొన్నారు. అలాగే మాటూరు గ్రామంలో నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వరద బాధితుల సహాయార్థం హైస్కూల్ విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మధిరరూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన



సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలంలోని మాటూరుపేట గ్రామంలో పలువురు బాధితులకు కాంగ్రెస్ నాయకులు తల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి, అన్నెం రామకృష్ణారావులు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు మాదాల రామారావు, నాగిరెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, గొర్రెముచ్చు విజయరావు, జాలాది వెంకటకృష్ణ,ముదిగొండ వెంకటనారాయణ, చీదిరాల నాగేశ్వరరావు, అన్నెం రఘు, తంబళ్ల కొండ, తోట రమేష్, శీలం దుర్గారెడ్డి, ధనిశెట్టి వెంకటేశ్వరరావు, రెంటపల్లి స్వామి, అనుమోలు వెంకయ్య, సాదం రాంబాబు పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంతను పూడ్చిన ఆటో కార్మికులు

*మధిరరూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ రెండోవార్డు పరిధిలోని ఎన్‌జీవో, ముస్లిం, హనుమాన్ కాలనీలకు వెళ్లే రహదారిలో 8నెలల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ కోసం తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ విషయమై మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో స్వచ్ఛందంగా ఆటోయూనియన్ కార్మికులు బుధవారం ప్రమాదకరంగా ఉన్న ఆ గుంతను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మందా ఆనందరావు, షేక్.సైదా, లాల్‌సైదా, మస్తాన్, స్వామి, పవన్, చందా తిరుపతిరావు, వసీన్, మణికంఠ పాల్గొన్నారు.






## సేవా నిరతితో ముందుకెళ్తున్న బాగం ఫౌండేషన్

*బోనకల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

సేవా కార్యక్రమాల్లో పలువురికి ఆదర్శంగా నిలుస్తూ బాగం ఫౌండేషన్ నిర్వాహకులు బాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాల్లో ముందుకు



వెళ్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆదరణ వృద్ధాశ్రమానికి బాగం రాకేష్, రాధాకృష్ణల చేతుల మీదుగా ఫ్యాన్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. గతంలోనూ ఆదరణ వృద్ధాశ్రమ షెడ్ల నిర్మాణానికి సహకరించారు. ఇక్కడ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ నిర్విరామంగా బాధితులకు సేవలందించారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఫౌండేషన్ తరుపున ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రవి, వడ్డెబోయిన ఉపేంద్ర పాల్గొన్నారు.

## అధ్వానంగా తయారైన మధిర-ఇల్లూరు ఆర్‌అండ్‌బీ రహదారి

### ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, రైతులు

*మధిరరూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

మధిర నుంచి ఇల్లూరు వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. ఆంధ్రా-తెలంగాణ ప్రాంత సరిహద్దు అయిన కొణతమాత్కూరు బోర్డర్ చెక్‌పోస్టు వద్ద ఆర్‌అండ్‌బీ రహదారి ఆనవాలు లేకుండాపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారిలోని కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. గత ప్రభుత్వ హయాంలో ఈ రహదారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేయడంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అప్రోచ్ రోడ్డు కూడా గుంతలు పడి అధ్వానంగా తయారైంది. నిత్యం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఈ రహదారి నుంచే వాహనదారులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి అధ్వానంగా తయారుకావడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో వర్షాలకు పొలాలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు పొలాలకు తమ ఉత్పత్తులను తీసుకువెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరీ ముఖ్యమంగా రాత్రుల సమయాల్లో వాహనదారులకు గుంతలు కన్పించకపోవడంతో పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయడంతోపాటు కల్వర్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని వాహనదారులు, రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# ఆఫ్‌టైప్ బాధిత పామాయిల్ రైతుకు న్యాయం చేయండి

**తక్షణం వారిగోడు వినండి**

**టిఎస్ఎంఐపి పిడి రమణ నివేదిక**

**ఇక్కడ ప్రధానం**

**సామరస్య ధోరణిలో పరిహార విషయం ఆలోచించాలి**

**డైరెక్టర్‌ఆఫ్ హార్టికల్చర్‌కి రాష్ట్ర హైకోర్టు ఆదేశం**

సత్తుపల్లి-ప్రభాతవార్త

ఆఫ్‌టైప్ బాధిత పామాయిల్ రైతుకి సముచిత పరిహారం అందించే విషయంలో ఉద్యానవన శాఖ పెద్దమనసు చేసుకుని, పేద కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆర్డర్‌ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా దావానలంలా అంటుకుంటున్న ఈ పనికిమాలిన ఆయిల్‌పాం అంట్ల అంశం హైకోర్టుకి చేరిన విషయాన్ని ముందుగా ప్రభాతవార్త వెల్లడించిన విషయం గుర్తుండే ఉంటుంది. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి అనే రైతు 12 ఎకరాల విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టగా, ఇందులో చాలాభాగం పైన పేర్కొన్న ఆఫ్‌టైప్ మొక్కలు వచ్చాయి. అశ్వారావుపేట లోని ఆయిల్‌పాం డివిజన్ వీటిని సరఫరా చేసింది. ఫలసాయం అందించాల్సిన ప్రాయం వచ్చినా ఇవి అక్కరకు రాకపోయే సరికి ఆ రైతు కంగారుపడ్డారు. దీనిపై ప్రభాతవార్త ప్రముఖంగా కథనాలను ముందుగానే అందించింది. "ముంచుకొస్తున్న ముప్పు" శీర్షికన రైతు దీనగాధను ప్రపంచానికి



ముంచుకొస్తున్న.. ముప్పు

పామాయిల్ ఉరిబిగిస్తున్న వ్యాధి

వేగంగా విస్తరిస్తున్న "స్పియర్‌రాట్"

ఇది అంటు వ్యాధిగా ప్రకటించిన నిపుణులు

లక్షణాలు కనపడ్డ నెలకే నేలకొరుగుతున్న చెట్లు

నివారణే తప్ప చికిత్సలేదంటున్న శాస్త్రవేత్తలు

మందులు కూడా అత్యంత ఖరీదు

విలవిల్లాడిపోతున్న రైతాంగం

అప్రమత్తమైన ఎన్ఆర్‌సి

2వ పేజీ

అశ్వారావుపేట-ప్రభాతవార్త: కోవిడ్ విలయాన్ని తలపిస్తూ పామాయిల్ వృక్షాలు నిలువునా నేలకొరుగుతున్నాయి. అశ్వారావుపేట-సత్తుపల్లి ప్రాంతాల్లోని కొన్ని తోటల్లో గడచిన 8 నెల్లుగా ఈ ఉప్పెన కొనసాగుతుండగా..ఇదేదో సాధారణ వ్యాధిలే..మందులు వాడితే సరిపోతుందనుకుంటూ సరిపెట్టుకున్న బాధితులకు..పిడుగులాంటి వార్త నిద్రలేకుండా చేసింది. "స్పియర్‌రాట్" అనే జబ్బు విస్తరిస్తున్నట్లు జాతీయ పామాయిల్ పరిశోధన (ఎన్ఆర్‌సి-పెదవేగి) సంస్థ ధృవీకరించడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సత్తుపల్లి కి చెందిన శీలపురెడ్డి శ్రీనివాసరెడ్డి గార్డెన్‌లో 8నెల్ల క్రితం లక్షణాలు బయటపడ్డాయి. వచ్చిన ఆకు వచ్చినట్లు ఎండిపోవడం దీని లక్షణం. మొదట్లో దీన్ని సాధారణాంశంగా తీసుకుని ట్రైకోడెర్మా-కొన్ని రకాల శిలీంధ్రనాశనులు-పురుగుమందులు వాడారు. లాభం లేకపోగా క్రమేపీ చెట్లు నిలువునా మసువుతున్నాయి. వేగంగా తోటంతా విస్తరిస్తున్నది. గడచిన ఏడు మాసాల్లో ఈ 8 ఎకరాల్లో 18చెట్లు తనువుచాలించాయి. దీంతో ఆందోళన మొదలయింది.

చాటిచెప్పింది. ఈ క్రమంలో సదరు బాధితుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నాలుగేళ్ళు సాకిన తోటలోని చాలా చెట్లు ఎందుకూ పనికిరాకుండా పోతే తన గతిఏమిటని నిగ్గదీశారు. ఈ నేపద్యంలో తెలంగాణా స్టేట్ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్- ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ ఈతోటను పరిశీలించి, రైతు వాదనతో ఏకీభవిస్తూ "ప్రొసీడింగ్ నెంబర్: పిడిఎంఐపి/ కెఎంఎం/ఎంఐఎస్‌సి/2024 తేది: 05.02. 2024" ద్వారా ఆఫ్‌టైప్ ప్లాంట్సుకూడా ఉన్నాయంటూ నివేదించారు. దీని ఆధారంతో ఆ బాధితుడు అనేకచోట్లకు కాళ్లరిగేలా తిరిగి తిరిగి చివరికి మరోదారి లేక హైకోర్టుని ఆశ్రయించారు. డబ్ల్యుపి నెంబర్:23358/2024 ద్వారా తన వాదన అంతా వినిపించి తనకు గరిష్టంగా రూ.60లక్షల నష్టపరిహారం చెల్లించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

### న్యాయమూర్తి తీర్పు

అత్యంత ప్రాధాన్యత గల ఈ రిట్‌కి సంబంధించి న్యాయమూర్తి ఈ విధంగా తీర్పు చెప్పారు. ఏదైతే బాధిత రైతు సోమిరెడ్డి ఉన్నారో.. ఆయన తనకు జరిగిన నష్టాన్ని సమస్త ఆధారాలతో సహా 04.03.2024 తేదీన హార్టికల్చర్ ఉన్నతాదికారులకు విన్నవించుకున్నారు. 05.02.2024 తేదీన ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ ఏదైతే రిపోర్ట్ ఇచ్చారో..దీన్ని ఆదారం చేసుకుని మాత్రమే 04.03.2024 నాటి విజ్ఞప్తి ఉన్నది. డైరెక్టర్‌ఆఫ్ హార్టికల్చర్ ఆ రైతు బాధని విని ఆకళింపు చేసుకుని, సహజ న్యాయసూత్రాల ప్రాతిపదికన విధిగా న్యాయం చేయండి. ఈ ఆర్డర్ కాపీ అందిన కేవలం 2 వారాల వ్యవధిలో ఈ సమస్యకు పరిష్కారం కావాలి. ఇది ఆ తీర్పు సారాంశం. ఈ అమూల్యమైన తీర్పు తదుపరి పర్యవసానా లన్నింటినీ ప్రభావార్త ఎప్పటికప్పుడు అందిస్తుంది.



## అధ్వానంగా తయారైన మధిర-ఇల్లూరు ఆర్అండ్‌బీ రహదారి

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, రైతులు**

మధిరరూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మధిర నుంచి ఇల్లూరు వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. ఆంధ్రా-తెలంగాణ ప్రాంత సరిహద్దు అయిన కొణతమాత్మూరు బోర్డర్ చెక్‌పోస్టు వద్ద ఆర్అండ్‌బీ రహదారి ఆనవాలు లేకుండాపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారిలోని కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. గత ప్రభుత్వ హయాంలో ఈ రహదారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేయడంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అప్రోచ్ రోడ్డు కూడా గుంతలు పడి అధ్వానంగా తయారైంది. నిత్యం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఈ రహదారి నుంచే వాహనదారులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి అధ్వానంగా తయారుకావడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో వర్షాలకు పొలాలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు పొలాలకు తమ ఉత్పత్తులను తీసుకువెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరీ ముఖ్యంగా రాత్రుల సమయాల్లో వాహనదారులకు గుంతలు కన్పించకపోవడంతో పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకోల్లలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయడంతోపాటు కల్వర్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని వాహనదారులు, రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## వరద బాధితులకు యోగ స్టూడియో 50వేల ఆర్థిక సహాయం

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

మున్నేరు ఉగ్రరూపంతో ఇల్లు మునిగిన వరద బాధితులకు యోగ స్టూడియో నిర్వాహకులు బుధవారం 50వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందించారు. స్థానిక మోతెనగర్, బొక్కలగడ్డ, మంచికంటినగర్, జూబ్లీక్లబ్ ఏరియాలోని నిరుపేదలకు సర్వం కోల్పొయిన చిరు వ్యాపారులకు మొత్తం 25 మందికి ఆర్థిక సహాయాన్ని అందించారు. స్థానిక గట్టయ్య సెంటర్‌లోని యోగ స్టూడియో నిర్వాహకులు అజిత్ ఆశ, రమాదేవిలు మున్నేరు బాధితులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా యోగ స్టూడియో నిర్వాహకులు అజిత్ ఆశ, రమాదేవిలు మాట్లాడుతూ గత 40ఏళ్లలో ఇంతటి మున్నేరు వరద భీభత్సం రాలేదని, ఈ వరద భీభత్సంలో మున్నేరు ఏరియా ప్రాంత ప్రజలు సర్వం కోల్పొయారని ఈ విషాదం ప్రతి ఒక్కరిని కలిచి వేస్తుందన్నారు. తమ వంతు సహాయంగా బాధితులకు 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని వివరించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బీఐ క్విజ్ పోటీలు

**- డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పోటీలు**

**- ఈనెల 17వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్11 - ప్రభాతవార్త:

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఏర్పాటు చేసి 90సంవత్సరాలను పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని డిగ్రీ విద్యార్థులకు స్టేట్, జోనల్, నేషనల్ లెవల్స్‌లో ఆర్‌బిఐ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి అన్నారు. బుధవారం పాల్వంచ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్స్ చేయించారు. ఈ సందర్భంగా లీడ్‌బ్యాంకు మేనేజర్ మాట్లాడుతు విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పోటీలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఆర్‌బిఐ90క్విజ్.ఇన్ వెబ్‌సైట్లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఎవరైనా, ఎందరైనా క్విజ్‌లో పాల్గొనవచ్చని, హిందీ, ఆంగ్లభాషల్లో పోటీలను నిర్వహిస్తారన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 17వరకు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 19 నుంచి 21



వరకు ఉదయం 9నుంచి రాత్రి 9గంటల వరకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు పోటీలో పాల్గొనేలా ప్రోత్సాహించాలని కోరారు.

దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్‌బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర, సాంకేతిక సమకాలిన అంశాలకు సంబంధించిన ప్రశ్నలను మల్టిపుల్ ఛాయిస్‌గా ఇస్తారన్నారు. క్విజ్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఆర్‌బీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌ను ఇస్తుందని, ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు స్టేట్‌లెవల్‌లో మొదటి బహుమతి రూ. రెండులక్షలు, ద్వితీయ బహుమతి రూ.లక్షన్నర, తృతీయ బహుమతి రూ.లక్ష ఉంటుందని, జోనల్ లెవల్‌లో రూ.ఐదులక్షలు, రూ.నాలుగు, రూ.మూడు లక్షలు, నేషనల్ లెవల్‌లో రూ.పదిలక్షలు, రూ.ఎనిమిది లక్షలు, రూ.ఆరు లక్షలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మ, బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాల్ ఆఫ్ కైండ్‌నెస్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వరద బాధితులకు దుస్తులు పంపిణీ

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో దంసలాపురం ప్రాంతంలో వరద బాధితులకు వాల్ ఆఫ్ కైండ్‌నెస్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవార్డు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కెస్ నాయుడు ఖమ్మం, వాల్ ఆఫ్ కైండ్ నెస్ అధ్యక్షులు దంతల సుధాకర్, కల్లూరు టీచర్స్ ప్రముఖ వ్యాపారి వీరభద్రం, చక్రవర్తి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు బొమ్మిశెట్టి రమేష్, బండి విజయ, కవిరాజ్‌నగర్ తదితరులు పాల్గొన్నారు.మినీ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా సుమారు 800 మందికి అందజేశారు.

## సైదులు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

నగరంలో 33వ డివిజన్ గాంధీనగర్ నందు సైదులు కరాటే స్కూల్ వారి గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అన్న పరబ్రహ్మ స్వరూపిణి అన్నంను మనం వృదా చేయకుండా తగినంతగా పెట్టుకొని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ 2 సాంబశివరావు, కరాటే సైదులు, భారతీయ జనతాపార్టీ 33డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి ఈదుల వీరభద్రం, జ్యోతి పాల్గొన్నారు.

# సర్వం కోల్పోయాం

**నిలువ నీడ లేదు**
**కట్టుకోవడానికి బట్టలేదు**
**తినేందుకు తిండి లేదు**
**రక్షించండి మహాప్రభో**
**తమ కళ్ల ముందే పంట పొలాలు,ఇండ్లు కొట్టుకుపోయాయి**
**జీవించేది ఎలా**
**కేంద్ర బృందం ముందు గోడువెళ్లబుచ్చుకున్న వరద బాధితులు**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** వరదలు బీభత్సాన్ని సృష్టించాయి. పంటలు,ఇంట్లో సామాన్లు, నిత్యావసర సరుకులు కళ్లముందే కొట్టుకుపోయాయి. ఒంటి మీద బట్టలు మినహా మరేమి మిగలకుండా ఇండ్లను వదిలి గూడు చెదిరి దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ఆదుకోండి మహాప్రభో అంటూ వరద బాధితులు కేంద్ర బృందం ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృందం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. ఆరుగురు ప్రతినిధుల కేంద్ర బృందం జిల్లాకు వచ్చి రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒక గ్రూపు పంట నష్టం, మరో గ్రూపు రోడ్లు, వంతెనలు, ఇండ్లు, రహదారుల నష్టాన్ని అంచనా వేసే పనిలో భాగంగా పర్యటించారు. పంట నష్టం అంచనా వేసే గ్రూపు కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం, పాలేరు వరద కాలువను పరిశీలించారు. రెండో గ్రూపు ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, నష్టపోయిన ప్రాంతాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైదారాబాద్ నుంచి కారులో వచ్చిన కేంద్ర బృందం కూసుమంచి మండలం నాయకన్‌గూడెం సమీపంలో గల టోల్‌ప్లాజా సమీపంలో ఆగి ఇక్కడ దెబ్బతిన్న నేషనల్ రోడ్డును పరిశీలించారు. అక్కడే నిల్చోని పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. పాలేరు సమీపంలో గండ్లు పడిన నాగార్జున సాగర్ ఎడమ కాలువను సందర్శించారు. ఇక్కడే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న బాధితులు భారీ వర్షాల వల్ల మున్నేరు పొంగి ప్రవహిస్తుండటంతో వరితోపాటు, మిగిలిన పంటలన్ని కొట్టుకుపోయాయి. ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో వ్యవసాయంచేసే స్థితిలో లేమని రైతులు వారు ఆవేదనను వ్యక్తం చేశారు.లోక్యాతండాకు చెందిన హలావత్ నరసింహారావు బాధితుడు అనే రైతు మాట్లాడుతూ ఈ నష్టం పూడేదెట్లా మేము బ్రతికేది ఎట్లా మా పిల్లలను బ్రతికించుకునేది ఎట్లా అంటూ తీవ్రమైన ఆవేదనను వెలబుచ్చడంతో బృందంలోని సభ్యులు సైతం ఆ రైతును సముదాయించారు. అటు తర్వాత మల్లాయిగూడెం వద్ద కొట్టుకుపోయి ఆనవాళ్ళు లేకుండా పోయిన రోడ్డు చూసి ఆశ్చర్యపోయారు. తదనంతరం ఎర్రగడ్డ తండా వద్ద గల భక్తరామదాసు ప్రాజెక్టును పరిశీలన చేయగా రెండు మోటర్ల యూనిట్లు నీట మునిగి ఒండు మట్టితో నిండిపోయాయి. ఇవి తక్షణమే బాగు చేయాలని బాగు చేసి భక్తరామదాసు కాలువ ద్వారా నీరు విడుదల చేయాలని రైతులు కోరారు. నాయకున్‌గూడెం టోల్‌ప్లాజా వద్ద భోజనం అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, బూడిదంపాడు, కస్నాతండాలలో సుడిగాలి పర్యటన చేశారు. దెబ్బతిన్న పంటలను పొలాలను, పరిశీలించారు. ఈ సందర్భంగా తనగంపాడు వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. రైతు సంఘం నాయకులు భూక్యా వీరభద్రంలు రైతుల బాధల గురించి వివరించారు. నా జీవితంలో ఇలాంటి విపత్తును ఎన్నడూ చూడలేదని పంట దెబ్బతిన్న ఎకరం పొలానికి లక్ష రూపాయలు, అలాగే ఇండ్లు కోల్పోయిన వారికి లక్షరూపాయలు ఇచ్చి ఇండ్లను ప్రభుత్వమే కట్టించాలని పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోతే దేశానికి అన్నం పెట్టే రైతులు బిక్షాటన చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తదనంతరం తిరుమలాపాలెం మండలంలోని రాకాసితండాలో బాధితులతో కలిసి ప్రతి ఇల్లు తిరిగారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఆకేరు పొంగి ఒకేసారి వరద మా తండాను చిన్నాభిన్నం చేసిందని గ్రామానికి చెందిన మంగెమ్మ అనే బాధితురాలు కన్నీళ్ల పర్యంతమైంది. గ్రామాన్ని వరద సునామిలా చుట్టేసిందని నాలుగువైపులా నీరు చేరి మమ్మల్ని ఎటు కదలనీయకుండా చేశాయని పోతులగడ్డ రామయ్య, సహదేవ్‌లు వివరించారు. ఇంతా భారీ వర్షం వందేళ్ల చరిత్రలో ఎప్పుడు చూడలేదని మా పూర్వికులు సైతం చూడలేదంటున్నారని ఈ బీభత్సం నుంచి తమను రక్షించాలని భూక్య దేశ్యా అనే రైతు కేంద్ర బృందం సభ్యులకు చేతులు జోడించి నమస్కరించారు. ఈ బృందంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ జిల్లాలో జరిగిన వరద బీభత్సాన్ని పలు ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని నివేదికల ద్వారా కేంద్ర బృందానికి అందించడంతోపాటు రైతులు, వరదల వల్ల దెబ్బతిన్న బాధితులు కేంద్ర బృందానికి ఇన్‌ఫాక్ట్ అయ్యేలా చేసి వారి సమస్యలను బృందానికి అర్ధమయ్యేలా చేయగలిగారు. ఈ బృందంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధారిటి అధికారి కెపి సింగ్, నాయక్‌కుమార్, శివయ్య, జాతీయ రహదారుల ఎస్‌సి.ఎస్‌కె.కుసుహుహ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి అధికారి మేల్‌ఖాన్‌సింగ్, ఎన్‌ఆర్‌ఎస్ఎస్ ఎస్‌సి శెట్టివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ అధికారి అరవిందకుమార్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్రకుమార్, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్**



## 24గంటల్లో క్లెయిమ్స్ సెటిల్

**వరద బాధిత వాహనదారులకు దిన్యూఇండియా అసురెన్స్ కంపెనీ చేయూత**

**ఖమ్మం, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** వరదల ప్రభావానికి భారీగా నష్టపోయిన వాహనదారులకు 24గంటల్లో క్లెయిమ్స్ సెటిల్ చేసి బాధితులకు దిన్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ చేయూత అందించింది. వరదలు వల్ల వాహనాలు కొట్టుకుపోవడం నీళ్లలో తడిసి పనిచేయకుండా తీవ్ర నష్టానికి గురికావటం వంటి బాధ్యతలకు దిన్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చి బాధితులు ఉంటున్న ప్రాంతంలోనే క్లెయిమ్స్ సెటిల్ చేయడం విశేషం. అందులో భాగంగా లారీ ఒనర్స్‌కి స్వయంగా లారీ ఆఫీసుకు వెళ్లి క్లెయిమ్స్ సెటిల్ చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ ఇలా బాధితుల వద్దకే వచ్చి నష్టపరిహారాన్ని అందజేయడం పాలసీ హోల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం క్లెయిమ్స్ హబ్ ఇంచార్జి హేమలత, రోషన్‌బాబు, రమేష్, నరేష్ తదితరులు క్లెయిమ్ సెటిల్ చేయడం, పాలసీదారులకు జరిగిన నష్టాన్ని పూర్ధ్బదంలో సహాయపడ్డారు. వరదల వల్ల నష్టపోయిన వాహనదారులు ఎవరైనా ఉంటే తక్షణమే 9849199191 నెంబర్‌ను సంప్రదించాలని హేమలత విజ్ఞప్తి చేశారు.

## హెల్పింగ్ హాట్స్ఆఫ్ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



హెల్పింగ్ హాట్స్యాఫ్ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పారా ఉదయ్‌కుమార్, పారా సత్యనారాయణ ఆ ధ్వర్యంలో మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలకు నిత్యవసర సరుకులను బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి విపత్తు ఎప్పుడు జరగలేదన్నారు. చదువుకునే పిల్లలు పుస్తకాలు, సరుకులు పాడైపోవడం కొట్టుకుపోవడం జరిగిందన్నారు. ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్చంద సంస్థలు నిత్యవసర సరుకులు పంపిణీ చేసేటప్పుడు తీసుకున్నవాళ్లే ఎక్కువమంది తీసుకుంటున్నారని నిజమైన పేదవాళ్లకు అందటం లేదని గుర్తుచేశారు. ప్రభుత్వాలు స్వచ్చంద సంస్థలు పేద ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా ఉదయ్ కిరణ్, రమణ, కుమార్, శివ, రాకేష్ దత్త, రాంప్రసాద్, శిరిడి సాయినాథ్, రాజేష్, పృధ్వి, రఫీ, హెల్పింగ్ హార్ట్స్ టీమ్ పాల్గొన్నారు.

# కళాకారులకు ఎన్ఆర్ఐ సతీష్ దర్భ చేయూత

**25వేల ఆర్థిక సాయం**
**అయిదువేల నిత్యావసర సరుకులు పంపిణీ**
**మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు**






**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ చేయూత. కళాకారులుగా సుపరిచితులై సీనియర్ ఎన్టీఆర్ అభిమానిగా మరణించిన ధరావత్ నరేష్ నాయక్ కుటుంబానికి అదే విధంగా యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత కళాకారుడు రేలా నాగరాజుకు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన స్టోన్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్ వారి కుటుంబ సభ్యులకు సీనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎన్నారై సతీస్ దర్భ సహకారంతో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన సతీమణి శైలజతో కలిసి రూ. 25వేల రూపాయలు, 5వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్గాన్ యాడ్స్ అధినేత దండ లక్ష్మణరావు కలిసి అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ కళాకారులుగా పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మంజిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి,నీరు సేవించాను. నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్టాలు, నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా వెళ్లి మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని సతీష్ దబ్బా ద్వారా సహాయం అందించేందుకు వచ్చాన్నారు. మున్నేరు వరద భీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మేఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో వస్తువులను పంపిణీ చేసి వారికి బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేసి చేయూతను అందించారు.




## విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అన్నారు. ఆయన బుధవారం కళాశాల విద్యార్థి టి.పాండురాజు తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానం పొందిన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పాండురాజు రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ బెంచ్‌ప్రెస్ 53కేజీల విభాగంలో ప్రథమస్థానం సాధించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా క్రీడల్లో భాగస్వాములైతే విద్యార్థులు ఉన్నతవిద్యతోపాటు ఉద్యోగ అవకాశాలలో ప్రత్యేక అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతిఒక్కరు క్రీడలపట్ల ఆసక్తి ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ సాంబమూర్తి, రామతిరుపతి, బూర్గుల సతీష్, లక్ష్మణ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా చెట్లకొమ్మలు ట్రిమ్మింగ్ చేయాలి

**- ఏరియా ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. పీవీకాలనీ సివిల్-2 ఆఫీసు నుంచి అంబేద్కర్‌పార్కు వరకు రోడ్లకు ఇరువైపులా చెట్ల కొమ్మలు విపరీతంగా పెరిగాయని వాటిని ట్రిమ్మింగ్ చేయాలని ఆయన తెలిపారు.

## అఖిలపక్ష పార్టీలతో ప్రత్యేక సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :*



మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం వారి సూచనల మేరకు రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. స్పెషల్‌సమరీ డివిజన్-2025లో భాగంగా బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేస్తున్నారని అన్నారు. ఓటునమోదు, తొలగింపు, సవరణలు, బదిలీలు, సరిచేసుకునేందుకు సర్వేలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అన్నిరాజకీయపార్టీల నాయకులు బీఎల్‌వోలకు సహకరించి ఆరోగ్యవంతమైన ఓటరులిస్టుల కొరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అఖిలపక్ష రాజకీయపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు ఏర్పాటుచేసిన వినాయక మండపంలో శ్రీవిఘ్నేశ్వరునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు స్వామివారిని దర్శించుకొని పూజలు జరిపారు. అనంతరం హనుమాన్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :*



మండల కేంద్రంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని మణుగూరు అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అటవీ అధికారులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో ఉపేందర్, సెక్షన్ ఆఫీసర్ సీతారాములు, లక్ష్మయ్య, నాగరాజు, ముజుబుద్దీన్, రామచంద్రయ్య, బీట్ ఆఫీసర్లు, బేస్‌క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

*అశ్వాపురం,సెప్టెంబర్11,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మల్లెలమడుగు అంగన్‌వాడీ కేంద్రం-1లో బుధవారం ముగ్గురు గర్భిణీలకు సీమంతం మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బూర్గంపాడు ఐసీడీఎస్ సిడిపిఓ ప్రమీల,ఎసిడిపిఓ రేవతిహాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ ప్రమీల మాట్లాడుతూ గర్భినీలు,బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఆకుకూరలు,పండ్లు,క్యారెట్,బీట్‌రూట్ వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు.కిషోర బాలికలకు ఎనీమియా వ్యాధి గురించి అవగాహన కల్పించారు.అనంతరం కేంద్రంలో ఏర్పాటుచేసిన పోషకాహార ఎగ్జిబిషన్‌ను తిలకించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనలక్ష్మి, సక్కుబాయి.సావిత్రి,అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ,ఇసంపల్లి నాగమణి, చల్లా రావమ్మ,సాహితి,దీప్తి,ఆశావర్కర్లు లక్ష్మి, పూర్ణ, గర్భినీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువ ఆక్రమిస్తే చర్యలు

**తహశీల్దార్ నాగ ప్రసాద్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెంలోని డ్రైనేజీ కాలువలను తహశీల్దార్ నాగప్రసాద్ బుధవారం పరిశీలించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. కాలువల ఆక్రమణల వల్ల డ్రైనేజీలో నీళ్లు ప్రవహించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అంతే కాకుండా ట్రాఫిక్ కూడా ఇబ్బంది కలుగుతుందని కాలువలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

*అశ్వాపురం,సెప్టెంబర్11,ప్రభాతవార్త.*



జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం బుధవారం మండలకేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం రేంజ్ కార్యాలయంనుండి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రధాన కూడలిలలో ఫారెస్ట్ సిబ్బంది మానవహారం చేపట్టి,అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రేంజర్ రమేష్,వెంకటాపురం డీఆర్ఓ వెంకటరావు,అశ్వాపురం డీఆర్ఓ ధనలక్ష్మి,సారపాక డీఆర్ఓ సుజాత,ఇరవెండి సెక్షన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్,మొండికుంట సెక్షన్ ఆఫీసర్ శంకర్ మరియు రేంజ్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండల సమస్యలు మంత్రి తుమ్మల దృష్టికి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని నెలకొని ఉన్న రైతు సమస్యలను భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. భద్రాచలం పర్యటనకువ చ్చిన మంత్రి తుమ్మలను దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఆ పార్టీ సేవా దళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి బుధవారం భద్రాచలంలో మంత్రిని కలిసి దుమ్ముగూడెం మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. మండలంలో రైతులకు యూరియా, రైతు భరోసా, తదితర పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల దుమ్ముగూడెం మండలమే కాకుండా రైతులందరికి ప్రభుత్వం ఇచ్చే పథకాలు సక్రమంగా అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఘనంగా నవపత్రి నవరాత్రులు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం కొత్తమార్కెట్‌లో ఏర్పాటు చేసిన కొత్తమార్కెట్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ఆకర్షణీయంగా నిలిచింది. అర్చకస్వాములు రోజుకో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా కమిటీ సభ్యుల కుటుంబసభ్యులు, పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన ప్రసాదాలను స్వామి వారి నివేదిస్తున్నారు. కొత్తమార్కెట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడం వరుసగా ఇది మూడవ సారి. ఈ సందర్భంగా పలువురు అధికారులు పర్యావరణానికి ఎంతో మేలును కలిగించే మట్టి గణపతిని ప్రతి సంవత్సరం ప్రతిష్టించడం పట్ల అభినందనలు తెలుపుతున్నారు. పలువురు ప్రముఖులు మట్టి గణపతి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ డివి

ఇల్లెందుటౌన్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:

పట్టణంలోని 24ఏరియా రామాలయం, ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లోని గణనాధులను దర్శించుకొని బుధవారం



అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అ ంతకు ముందు వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి శుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలిగేలా చూడాలని గణనాధుని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

**ఈ నెల 17న నిమజ్జనం..**

గణేష్ నిమజ్జన వేడుకలు ఈ నెల 17వ తేదిన జరుగుతాయని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం రోడ్‌లోని ఆట్ నెంబర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయన్నారు. సింగరేణి సంస్థ సహకారంతో భారీ క్రేన్ ఏర్పాటు చేస్తున్నదని, పోలీసులు పటిష్ట బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యుత్ దీపాల ఏర్పాటు కూడా చేస్తున్నామని తెలిపారు.

## ఆందోళన విరమించిన సోలార్ కార్మికులు

ఇల్లెందు అర్బన్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:

సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న 35 మంది కార్మికులను అకారణంగా



తొలగించడంతో గత 8రోజులుగా చేస్తున్న ఆందోళనలను బుధవారం విరమిస్తున్నట్లు జిఎం కార్యాలయ ఆవరణలో ఇఫ్టూ, సిఐటియు సంఘాల నాయకులు తెలిపారు. పలు దఫాలుగా అధికారులతో చర్చలు జరిపామని, ఫలితంగా కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని సింగరేణి అధికారి మోహన్‌రావు అంగీకరించినట్లు నాయకులు యాకూబ్ షావలి, తాళ్లూరి కృష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి జెడ్పిటిసి జగన్, మాజీ సర్పంచ్‌లు బన్సీలాల్, సక్రు, నాయకులు తేజ, గాంధీ, కిరణ్ తదితరులున్నారు

## అన్నదానం చాలా గొప్పది: కోరం సురేందర్

ఇల్లెందు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:

అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని 3వ, వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి మంచి జరగాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. రోజువారి పూజల దగ్గర నుండి వినాయక నిమజ్జనం వరకూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీలు చొరవతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పింగళి నరేష్, కమిటీ సభ్యులు జిఆర్.బాబు, సుబ్బారావు, శబరీష్, నవతేజ, శ్రీహర్ష, మనోజ్, మాధవ్, విక్కి తదితరులున్నారు.



## అధికారులకు సమస్యలపై అవగాణ లేకుంటే ఎలా

**-గుండాల మండల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాయం**

గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండల పరిధిలో అన్ని శాఖలకు సంబందించిన అధికారులు మండలంలోని సమస్యలపై అవగాహన లేకుండా ఉండటం ఏమిటని అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బధవారం గుండాల మండల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అడిగిన వివరాలను అధికారులు నివేదిక రూపంలో



అందిచకపోవడం సమస్యలపై స్పందించకపోవడం వల్ల ఎమ్మెల్యే తీవ్ర అసహానానికి గురయ్యారు. సమీక్షా సమావేశానికి నివేదికలను తీసుకురాకుండా ఎందుకొచ్చినట్లు ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అధికారులు పర్యవేక్షించాలని అభివృద్ధి పనులకు సంబందించిన నివేధికలను అందించినప్పుడే సమస్యలు పరిష్కారమై అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని గుర్తు చేశారు. ఎటువంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షించి సమస్యలపై నివేధికలను అన్నిశాఖల అదికారులు అందించాలని ఆజ్ఞాపించారు. అంతే కాకుండా మండలంలో ఎటువంటి విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నత్తనడకన సాగుతున్న మన ఊరు మనబడి, అమ్మఒడి, ఆదర్శపాఠశాలల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. వివిద గ్రామాల్లో అందుబాటులోకి రాని మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేసి తాగునీటిని అందించాలని అన్నారు. ఆర్వోఆర్ పట్టాలున్న రైతుల జోలికి ఫారెస్టు అధికారులు పోవద్దని మోటార్లు బిగించుకునేందుకు అనుమతులను ఇవ్వాలన్నారు. ముందుగా ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గర్భిణీ సామూహిక శ్రీమంత వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ ఘాట్‌ను ఆయన పరిశీలించారు. శెట్టిపెట్టి మీదుగా గుండాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, తహసిల్దార్ ఇమ్మాన్యుయేల్, ఎం.పీడీవో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సకాలంలో రైతులకు రుణాలను మంజూరు చేయాలి

గుండాల, ప్రభాతవార్త:

సకాలంలో రైతులందరికీ రుణాలను మంజూరు చేయాలని, రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతులకు రుణాలను అందజేయాలని కోరుతూ కాచనలప్లి ఎస్బీఐ బ్యాంకు ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రంను అందజేశారు. కాచనపల్లి బ్యాంకు పరిదిలో చాలాతక్కువ మంది రైతులకు రుణమాఫీ జరిగిందని రుణమాఫీ జరిగిన రైతులకు సైతం బ్యాంకు అధికారులు రుణాలను మంజూరు చేయడం లేదని అన్నారు. రైతులకు రుణాలను మంజూరు చేయకపోవడం వల్ల వడ్డీవ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు రుణాలను తెచ్చుకుని రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కాచనపల్లి బ్యాంకులో సిబ్బంది కొరత సైతం ఉన్నందున బ్యాంకుకు వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే సిబ్బంది ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను భర్తీ చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై లీడ్ బ్యాంకు అధికారులను కూడా కలసి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా వెంకన్న, గుగ్గిల్ల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, గణేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






## జేకే ఓసీ నూతన పీవోను సన్మానించిన గుర్తింపు సంఘం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని నూతన పీవోగా బాధ్యతలను స్వీకరించిన కె.కృష్ణమోహన్‌ను ఏరియా గుర్తింపు సంఘం నాయకులు ఘనంగా శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ముందుగా ఉదయం ఏఐటీయూసీకి గుర్తింపు సంఘంగా దృవీకరణ పత్రంను పొందిన సందర్భంగా గని కార్మికులతో నాయకులు అలాయి



బలాయి చేసుకుని మిఠాయిలు తినిపించుకుంటూ శుభకాంక్షలను తెలుపు కున్నారు. ఈ సందర్భంగా జేకే పరితలగనిలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేయాల్సిన విషయాలపై పీవోతో నాయకలు చర్చించారు. నూతన ఉపరితల గనిని త్వరలో ప్రారాంభించే విధంగా చొరవచూపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన ఓసీ ప్రారంభానికి అన్ని అడ్డంకులు తొలిగాయని త్వరలోనే గని ప్రారంభం కానుందని అన్నారు. పీవోతో పాటుగా మేనేజర్ , ప్రాజెక్టు ఇంజనీరు, కృష్ణమోహన్, పులి పూర్ణచందర్‌రావు,చెన్నయ్య, శివప్రసాద్, సుధాకర్‌లను గుర్తింపు సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వర్‌రావు, ఫిట్ కార్యదర్శి సంజీవచారి, సహాయ కార్యదర్శులు బొల్లెద్దు శ్రీనివాస్, చిక్కా ్రీనివాస్, రమేశ్, ప్రతాప్, పైడిరాజు, ఆంజనేయులు, నాదేండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మైహిపాల్, సూరజ్, సురేశ్, గోపిసింగ్ వంగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం

**పిఆర్టియు టియస్ జిల్లా ప్రధానకార్యదర్శి బి. రవి**

టేకులపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తి విధానంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల హక్కులు సాదించుకోలేకపోతున్నామని త్వరలో సర్వీస్ రూల్స్ సాధిస్తామని పిఆర్టియు టియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి తెలిపారు. టేకులపల్లి మండలంలో పలు స్కూళ్ళలో పిఆర్టియు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి, జిల్లా ఉపాధ్యక్షులు టి.రవీందర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని, మోడల్ స్కూల్ టీచర్స్‌కు 010 పద్దు ద్వారా జీతాలు ఇప్పిస్తామని, కేజీబీవీ టీచర్స్‌కు టైం స్కూల్ ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని యాజమాన్య ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని పేర్కొన్నారు. అలాగే పీజీ హెచ్‌ఎం ప్రమోషన్స్ ఇప్పిస్తామని 2003 డిఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నర్సయ్య, మండల అధ్యక్షులు జి. మోతిలాల్, బి. రమేష్ బాబు, కె. ప్రసాద్, రాజేష్‌ఖన్నా పాల్గొన్నారు.



## మండలంలో డిఇఓ ఆకస్మిక పర్యటన

### తరగతి గదులు, మద్యాహ్నభోజనం పరిశీలన

దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి బుధవారం దమ్మపేట మండలంలో ఆకస్మిక పర్యటన చేసి పాఠశాలలను



తనిఖీ చేశారు. మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగుపల్లి పాఠశాలలను సందర్శించిన డిఇఓ పాఠశాలల్లోని డిజిటల్ తరగతుల బోధన, ఎఫ్ఆర్ఎస్ నమోదు, మద్యాహ్నభోజన పథక అమలు, స్కూల్‌గార్డెన్ నిర్వహణ, 10వ తరగతికి ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. యుడైస్ డేటా నమోదు వంటి అంశాలపై హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో సమీక్షించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. పదిలో ఉత్తమ పలితాలు సాధించాలన్నారు. నాగుపల్లి పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మద్యాహ్నభోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి డిఇఓ భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్‌కె సైదులు, ఎంఇఓ కె లక్ష్మి, మండల నోడల్ అధికారి జగపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన డిఇఓ

దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

మండల పర్యటనకు విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి ఎమ్మెల్యే జారె ఆదినారాయణను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జారెను కలుసుకొని బొకే అందజేశారు. అనంతరం విద్యాశాఖ అభివృద్ధి గురించి పలు ముఖ్యమైన విషయాలపై చర్చించారు. దివ్యాంగుల సౌకర్యార్థం భవిత కేంద్రాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేకి డిఇఓ ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ తప్పకుండా భవిత కేంద్రం నిర్మించ డానికి తననుంచి సహాయ సహాకారాలు ఉంటాయని త్వరలోనే కలెక్టర్‌తో మాట్లాడి నిధులు సమీకరించి నియోజకవర్గంలో భవిత కేంద్రంను అందుబాటులోకి తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి ఎస్‌కె సైదులు, ఎంఇఓ కీసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో చిన్నారులు

దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

దమ్మపేటలోని ఎయిర్‌టెల్ టవర్ వీధిలో చిన్నారులు గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుతున్నారు. గత ఏడాది ఒక్క అడుగుతో ప్రారంభమైన వినాయకుడి విగ్రహం ఈ ఏడాది 4 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ వీధి పిల్లలంతా ఏకమై నిర్ణయం తీసుకుంటే పేరెంట్స్ సహకారంతో చిన్నారులు మరింత ఉత్సాహంగా వైభవంగా, సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. భక్తిప్రపత్తులతో చిన్నారులు చేస్తున్న ఉత్సవాలను చూసి పలువురు మెచ్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మనోజ్ఞ, ప్రజ్ఞ, చైతన్య, కృష్ణ, ప్రవీణ్, కుషల్, విజ్జు, చైత్ర, భువన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె



ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకటాద్రిగూడెంలో పర్యటించిన జారె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు, పాలు, పౌష్టికాహారంను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి భయంగా ఉందని ఎమ్మెల్యేకు అంగన్‌వాడీ టీచర్ తెలుపగా పాత భవనాన్ని కూల్చి కొత్త భవనం నిర్మిస్తామని అన్నారు. అనంతరం స్కూల్‌ను సందర్శించి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, విధి నిర్వహణలో సెల్‌ఫోన్‌లు వాడవద్దని అన్నారు. ఎటువంటి సమస్యఉన్నా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో సమావేశం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి డి వేణుగోపాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండి ఓటు లేని వారికి ఓటు నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా మరణించిన, డబల్‌గా నమోదైన వారి పేర్లను గుర్తించినట్లయితే ఫారం-7 ద్వారా బూత్ స్థాయి అధికారులతో విచారణ చేపించి తగు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఏమైనా సవరణలు ఉన్నచో ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని ఇట్టి సర్వేలో గ్రామం విడిచి వెళ్ళిన వారు, డబల్ ఓటర్‌లను, ఓటరు కార్డులో సవరణలను గుర్తించి రిజిస్టర్‌లో మరియు బిఎల్‌ఓ యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇట్టి సర్వే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 51శాతం పూర్తయిందని ఈనెల 20వ తేదీ వరకూ ఈ ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తహశీల్దార్‌లు కృష్ణ ప్రసాద్, హెచ్‌వి రామకృష్ణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా నిమజ్జనోత్సవాలు

### మండపాల వద్ద అన్నసమారాధనలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం గణేష్ నిమజ్జనోత్సవాలు కోలాహలంగా జరిగాయి. గత ఐదు రోజులుగా పూజలందుకున్న గణనాధులను పేటలో మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, తీన్మార్ నృత్యాలతో శోభాయమానంగా పురవీధుల్లో స్వామివార్లను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాలు జరిపారు. దాదాపు 25 మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాధులకు ఈ ఊరేగింపు జరిగింది. అదే విధంగా పట్టణంలోని కోనేటిబజార్ వద్ద, గుర్రాలచెరువు రోడ్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిపారు.






## ఘనంగా గణేష్ ఉత్సవాలు

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,11,ప్రభాతవార్త ;

మండల కేంద్రంలోని మోడల్ కాలనిలో ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించారు.ఐదు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు



నిర్వహిచారు.ఐదో రోజుల పూజాలు అనంతరం బుదవారం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్వామి వారి లడ్డు పాటను పిర్వహించారు.తదుపరి స్వామి వారి నిమజ్జన కార్యక్రమాన్ని మేళ తాళాలు,డిజె సౌండ్,పిల్లల ఆట,పాటలు,కోలాటలతో అత్యంత వైభవంగా నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## గణేష్‌ను దర్శించుకున్న తాటి

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,11,ప్రభాతవార్త ;

గణేష్ ఉత్సవాల సందర్బంగా మండల పరిదీలోని పార్కలగండిలో



ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గోని స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వహంచారు.అనంతరం కమిటి వారు తాటి వెంకటేశ్వర్లును శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాకా శంకర్,ప్రసాద్,అశోక్,కొమరం శివరాం,దాట్ల వెంకటేష్,కారం నాగేంద్రబాబు,కోండ్రు రంయ్య,సున్నం నరేంద్ర పాల్గోన్నారు.

## మినీ ఇండోర్ స్టేడియంను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేస్తాం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటకు మంజూరి కాబడిన మినీ క్రికెట్ ఇండోర్ స్టేడియంను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జంగారెడ్డిగూడెంలో రోడ్‌లో ప్రభుత్వం ద్వారా మంజూరై ఇండోర్ స్టేడియం, క్రీడా ప్రాంగణం పనులు ప్రారంభించడానికి సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్రీడా ప్రాంగణ నిర్మాణ నమూనాని పరిశీలించారు. ఆధునిక పరిజ్ఞానంతో స్టేడియంను అనతికాలంలోనే పూర్తిచేస్తామన్నరు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఇ శ్రీధర్, పిఆర్ స్పెషల్ ఎఇఇ అక్షిత, డిప్యూటి స్పోర్ట్స్ అధారిటి ఆఫీసర్ పరంధామరెడ్డి, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## టీచర్స్ కాలనీలో ప్రజలను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### విజేతలకు బహుమతులు పంపిణీ

వైరా, సెప్టెంబర్11,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు టీచర్స్ కాలనీ కొలువుదీరిన వినాయకుని విగ్రహం వదనద జరిగిన సాంస్కృతిక



కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ యువ నాయకుడు గ్రంధి ప్రవీణ్‌కుమార్ వినాయక విగ్రహం వద్ద జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను చూసి విజేతలకు బహుమతులు అందించేందుకు అక్కడికి పలువురు నాయకులను ఆహ్వానించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలగించేందుకు వైరాలోని పలువురు నాయకులు అక్కడ పాల్గొని వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన వారిలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కట్ల సంతోష్, అనుమోలు భాస్కర్‌రావు, మిట్టపల్లి రాఘవరావు, మోటపోతుల సురేష్ ఉన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా గెలిచిన కర్నాటి నవ్య, బండారి జితిన్, హన్సిక బహుమతులు అందజేశారు.

## రేచర్ల యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వైరా, సెప్టెంబర్11,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో రేచర్ల యూత్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పిసిసి



కార్యదర్శి కట్ల రంగారావు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కట్ల సంతోష్, రేచర్ల శ్రీకాంత్, రేచర్ల రాముడు, రేచర్ల వెంకటేష్, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల సత్యం తదితరులు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రేచర్ల యూత్ అండ్ రేచర్ల బజార్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవరాత్రి ఉతనసవాలను ఎంతోఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించుకుంటామని వినా యక చవితి అంటే మా ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషంగా ఒక ధైర్యంగా ఉంటుంది. అలాంటి పండుగను జరుపుకోవడం ఎప్పటి నుంచో ఆనవా యితగా వస్తుందని, నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం పాల్గొని గణపతిని పూజించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేచర్ల సైదులు, కాంపాటి సత్యనారాయణ, రేచర్ల విశ్వనాథం, రేచర్ల రామారావు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

మధిరరూరల్, సెప్టెంబరు 11, (ప్రభాతవార్త): ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని తొండలగోపవరం, తొర్లపాడు, సాయిపురం గ్రామాల్లోని వరద బాధితులకు



ప్రభుత్వం నుంచి మంజూరైన నిత్యావసర సరుకుల కిట్లను బుధవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, అద్దంకి రవికుమార్, చేబ్రోలు కృష్ణ, నరెడ్ల వెంకటరెడ్డి, వాసిరెడ్డి రవికుమార్, బొబ్బిల వీరవెంకయ్య, కాశిబోయిన శేషుకుమార్, వాసిరెడ్డి వెంకట్రావ్, వేల్పుల సాంబయ్య, షేక్.ఉద్దండుసాహెబ్, మేడేపల్లి మాధవరావు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్ జర్పల లక్ష్మణ్ మృతి

### అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందించిన ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి

### నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామస్తులు

కామేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం బాసిత్ నగర్ పంచాయితీలో మల్టీ పర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న జర్పల లక్ష్మణ్ (32) బుధవారం మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు.కుటుంబ యజమాని





మృతితో వారు బోరున విలపించారు.లక్ష్మణ్ అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వపరంగా మండల పంచాయతీ అధికారి పి.ప్రభాకర్ రెడ్డి,స్థానిక పంచాయతీ కార్యదర్శి సురేష్ బాధిత కుటుంబానికి అందజేశారు.లక్ష్మణ్ మృతి పట్ల గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, మల్టీ పర్పస్ వర్కర్లు ధారావత్ వీరన్న, లేళ్ల కృష్ణ, భూక్య రాంజీ, మల్టీపర్పస్ వర్కర్ల సంఘం మండల నేత మేకల మల్లికార్జున్ యాదవ్ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అదే విధంగా లక్ష్మణ్ మృతదేహం పై టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాలు నాయక్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.లక్ష్మణ్ మృతి తీరనిలోటని వారి సేవలు మరువలేనివని అన్నారు.







## కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

కామేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): కామేపల్లి కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు, దుస్తులను బుధవారం పంపిణీ చేశారు.కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఎన్నమాల శ్యాంసుందర్ సారధ్యంలో బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఏ. ప్రనూపా, కమిటీ సభ్యులు సాతునూరి దావీదు, నోసిన స్టెపిన్, వి.ప్రవీణ్, కే.విజయ తదితరులు పాల్గొన్నారు.కాగా నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేసి ఆదుకున్నందుకు వరద బాధితులు కల్వరి గ్రేస్ ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## ధ్వంసమైన బిటి రహదారి మరమ్మత్తుల చేపట్టండి..మహాప్రభో

### -వివిద గ్రామాల ప్రజలు అభ్యర్ధన

నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ఇటీవల కురిసిన భారీ వర్షం, వరదల వలన నేలకొండపల్లి టూ ముజ్జుగూడెం గ్రామాల మధ్యన నేలకొండపల్లి గ్రామం వద్ద బిటి రహదారి వరదల కారణంగా పెచ్చులు ఊడి గుంతలు పడి కొట్టుకోపోయింది. ఈ



రహదారి పైన ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజులు గడిచిపోతున్నా రహదారి మరమ్మత్తు పనులను పట్టించుకునే వారే కరువైనారని వివిద గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం, వరదలతో నిదానం వాగు (కత్తువ) వద్ద గల ఈ బిటి రహదారి కొట్టుకుపోయినా తాత్కాలిక మరమ్మత్తులు చేసేవారే లేరని వారు అంటున్నారు. మండల కేంద్రమైన నేలకొండపల్లికి ఈ రహదారి పైన ఏడు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని వారు చెప్పారు. మండలం లోని ముజ్జుగూడెం, అనాసాగరం గ్రామాల ప్రజలే కాకుండా ముదిగొండ మండలం లోని చిరుమర్రి, పమ్మి, మల్లన్నపాలెం, అమ్మపేట, కమలాపురం గ్రామాల ప్రజలు ఈ రహదారి పైననే రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వరదలతో ధ్వంసమైన ఈ బిటి రహదారిన వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

### పాల్గొన్న ఎంపిడివో రవీందర్

కామేపల్లి సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో నేను నా ఖమ్మం కోసం సహాయార్థం కార్యక్రమంను బుధవారం నిర్వహించారు.పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి దాతల నుండి ఖమ్మం వరద బాధితుల సహాయార్థం విరాళాలను సేకరించారు.ఎంపీడీవో జి.రవీందర్ పాల్గొన్నారు.నేను నా ఖమ్మం కోసం సహాయార్థం ప్రాధాన్యతను వివరించారు.ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా సహాయాన్ని అందించి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు.మానవ సేవే మాధవసేవ అన్నారు.గోరంత సాయం బాధితులకు కొండంత అండనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది శీలపాక శేషయ్య, పెరుగు శ్రీను, అజ్మీర రమేష్, అజ్మీర నవీన్, అజ్మీర భక్తియా, కన్నెబోయిన హన్మంతరావు, గ్రామస్తులు, మహిళలు, యువజనులు, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండపాల్లో పూజలందుకుంటున్న గణనాధులు

### భక్తులను సాంస్కృతిక కార్యక్రమాలు

### అన్నదాన కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*

మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంతో పాటు మండలలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువైన ఉన్న గణనాధులకు ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా కొలువైన ఉన్న గణనాధుల మండపాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు కనువిందు చేస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలోని కోదండ రామాలయం ఆవరణలో ఆర్యవైశ్య మరియు వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణేషుడిని రోజుకొక అలంకరణలో నిత్యం గణనాధుడికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది. మండల మరియు పట్టణ వాసవిక్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, పసుమర్తి గోపాలరావుల ఆధ్వర్యంలో గణేశుని మండపంలో ప్రతి రోజు మహిళలచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్; ద్వారకాపూర్ కాలనిలోని మహాగణపతి నవరాత్రుల కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు డా. మట్టా దయాంనద్ విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, గ్రాండ్ మౌలాలి, మాధురి ప్రసాద్‌లు హాజరై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పై గణేష్ మండపాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యమ్రాలను ఎమ్మెల్యే డా మట్టా రాఘమయి దంపతులు ప్రాంరభించి మహిళలకు స్వయంగా వారు భక్తులకు వడ్డించారు. పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ప్రసన్న గణపతి (మనగుడి) ప్రాంగణంలో విశ్వశాంతి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆ పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాదాపు 3 గంటల పాటు కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. కూచిపూడి నృత్య ప్రదర్శలు, భారతీయ ప్రాచీణ పండుగలు వాటి విశిష్టత, మన సంస్కృతి సాంప్రదాయాలకు సంబందించిన విద్యార్థుల ప్రదర్శనలు పలువురిని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు గాదెరెడ్డి రాంబాబు రెడ్డి, ఏకాదశిమూర్తి, ఎం. క్రాంతి కుమార్, రవి రాజు, నరేందర్ రెడ్డి, ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

**గంగారంలో :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రింగ్ సెంటర్‌లో మరియు గ్రామంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు రాత్రి సమయాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషంగా తిలకిస్తున్నారు. రింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు








## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

*పెనుబల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు బుధవారం మండలంలోని పలు గ్రామపంచాయితీలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గూడురు మాధవరెడ్డి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాధ్, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## "నా ఖమ్మం కోసం నేను" కార్యక్రమంలో భాగస్వాములు కండి

### - తల్లాడలో లక్ష రూపాయలు విరాళాల సేకరణ

*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

నా ఖమ్మం కోసం నేను... అనే నినాదంతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పిలుపు మేరకు మండలంలోని ప్రముఖులు, ప్రజలు, రాజకీయ నాయకులు భాగస్వాములు కావాలని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. ఇటీవల వరద సృష్టించిన భీభత్సానికి ఖమ్మం తల్లడిల్లగా జిల్లా కలెక్టర్ దెబ్బతిన్న ఖమ్మం ప్రజలను ఆదుకోవడం కోసం కృషిచేస్తుండగా అందులో భాగంగా మండలంలో వినాయకుడి మండపాల వద్ద ప్రజలకు ఉపయోగపడే పాత బట్టలు, చెప్పులు, వినియోగంలోకి రాని వస్తువుల సేకరణ కోసం ఏర్పాట్లు చేయాలని, ఆర్థికంగా నిధులు సమకూర్చడం కోసం హుండీలు కూడా ఏర్పాటు చేయాలని కోరడంతో అధికారులు మండలంలో 108 కళ్యాణ మండపాల వద్ద, బ్యాంకుల వద్ద హుండీలు ఏర్పాటు చేయగా తల్లాడకు చెందిన ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరి మోహన్‌రావు రూ. 20 వేలు, పొట్టేటి జనార్థన్‌రెడ్డి రూ. 10 వేలతో పాటు హుండీల ద్వారా రూ. 1,00,000ల నగదు, 423 చీరలు, నోట్ పుస్తకాలు సేకరించి కలెక్టర్‌కు పంపడం జరిగిందని చంద్రమౌళి తెలిపారు. ప్రజలు తమ వంతుగా జిల్లా కేంద్రం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## రుణమాఫీ రైతు భరోసా అమలుచేయాలి

### - జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్

*కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రైతు భరోసా పథకాలు అమలుకోసం ఎలాంటి షరతులు లేకుండా అమలుచేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో గంపల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరదలు వచ్చి చాలా మంది సర్వం పోగొట్టుకున్నారని వారిని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా సిపిఎం పార్టీ శక్తి మేరకు కృషి చేసి అండగా నిలిచిందన్నారు. సిపిఎం పార్టీ గ్రామ స్థాయి మహాసభలు ఈ నెల నుండి ప్రారంభమయ్యాయన్నారు. మహాసభల జయప్రదం కోసం ప్రత కార్యకర్త కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల కమిటి సభ్యులు ముదిగొండ అంజయ్య, నాయుడు చందర్‌రావు, సామినేని హనుమయ్య, దోమతొట్టి పుల్లయ్య, వల్లెబోయిన రామనాథం, మోదుగు వెంకయ్య, సామినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు విధిగా పోషకాహారం తీసుకోవాలి

### - సిడిపిఓ నిర్మల జ్యోతి

*పెనుబల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలు విధిగా పోషకాహారం తీసుకోవాలని సిడిపిఓ నిర్మల జ్యోతి కోరారు. పోషణమాసం సందర్భంగా మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామపంచాయితీ తండాలో బుధవారం గర్భిణీ, బాలింతలకు, తల్లులకు సిడిపిఓ పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలలో రక్తహీనత, పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టిండచం, తల్లిపాల విశిష్ఠత గురించి వివరించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం గురించి లంకాసాగర్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్ వివరించారు. అనంతరం నిర్మల జ్యోతి గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాశన, అక్షరాభ్యాసాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ మెహరున్నీసా, సూపర్‌వైజర్ అనురాధ, ఉపాధ్యాయురాలు సరోజిని, కార్యదర్శి మహేష్, హెచ్‌విలు, అంగన్‌వాడీ టీచర్లు రాణి, మాధవి, ఉష, సత్యవతి, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



## "నా ఖమ్మం కోసం నేను" విరాళాల సేకరణ

*కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పంచాయితీలో నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా బుధవారం దుకాణాలు, ఇళ్ళల్లో తిరిగి మొత్తం రూ. 10,247/- నగదును సేకరించారు. ఇట్టి మొత్తాన్ని ఎంపిడిఓ చంద్రశేఖర్ అందజేయడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్‌బాబు, పంచాయితీ కార్యదర్శి శీలం నాగశేషారెడ్డి, పంచాయితీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ దీపికలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్ల



డించారు. బుధవారం వీరమళ్ళ గుణర్శిని జ్ఞాపకార్థం నేలకొండపల్లి గ్రామంలోని ఎస్సిబిసి కాలనీలో గల సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ పాఠశాల విదా ౹ర్థులకు నోట్‌బుక్స్, పెన్నులను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రామరావు, మాజీ ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి.వాజిద్, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, బిఆర్ ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, కందాళ యూత్ అధ్యక్షుడు దాసరి ఉదయ్, వీరమళ్ళ కృష్ణ, మండల బిఆర్ఎస్ నాయకులు పగిడికత్తుల రాంబాబు, వంశీ పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్‌గా జే.మాణిక్‌రావు బాధ్యతలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి మండల తహసీల్దార్‌గా జే.మాణిక్‌రావు బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం ఇక్కడి మండల తహసీల్దార్‌గా పని చేసిన గౌరీశంకర్ హనుమకొండకు బదిలీ అయ్యారు. అప్పటి నుండి దాదాపు రెండు నెలల పాటు ఇక్కడి మండల డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ స్థానిక మండల ఇంచార్జ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహి స్తున్నారు. మంచిర్యాల జిల్లా కాశీపేట మండలం తహసీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జే.మాణిక్‌రావు పదోన్నతి పై ఇక్కడి మండల తహసీల్దార్‌గా బదిలీ పై వచ్చి మంగళవారం ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



## ఎవ్వరూ అధేర్యపడవద్దు.. శ్రీనన్న అండగా ఉన్నారు

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల వెల్లడి**

**-వరద బాధితులకు నిత్యావర సరుకులు పంపిణీ**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
వరద బాధితులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉన్నారని, ఎవ్వరూ అధైర్యపడవద్దని, అందరికి తగిన న్యాయం చేస్తారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపించిన నిత్యావర సరుకులను బుధవారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాలలోని వరద ముంపు బాధితులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బొడ్డు బొంద య్య, మాజీ ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కడియాల శ్రీనివాసరావు, గూడవల్లి రామబ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, వల్లాల రాధాకృష్ణ, జెర్రిపోతుల అంజనీ, షేక్.ఖాజామియా, గుడిబోయిన వెంక టేశ్వర్లు, వజ్జా శ్రీనివాసరావు, కంజుల మోహనరెడ్డి, మీసా నాగేశ్వ రరావు, ఆరెకట్ల గురవయ్య, గరిడేపల్లి రామారావు, ఎస్కే.మస్తాన్, బోయి న వేణు, సూరేపల్లి రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో హస్పిటల్ కార్మికులు ధర్నా ఆంధోళన

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నేలకొండపలి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న ఆహస్పిటల్ స్వీపర్‌లు, పేషెంట్‌కేర్, సెక్యూరిటీగార్డులు బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య



కేంద్రం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండిగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు నినాధాలు చేసారు. అనంతరం స్థానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌కు వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లింపులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రతి రోజు హస్పిటల్‌కు విషజ్వరాలతో వస్తున్న రోగులకు సేవలు అందిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించకపోగా పనిభారం పెరగడంతో కార్మికులు అనారోగ్యం పాలౌతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా వైద్యశాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, ఉద్యోగభద్రత కల్పించి, కనీస వేతన చట్టంను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ ధర్నా ఆంధోళనా కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ హస్పిటల్ సూపర్‌వైజర్ వెంకట్, సంఘం నాయకులు, హస్పిటల్ కార్మికులు హీరాలాల్, సైదావలి, పగిడికత్తుల శ్రీలత, సుజాత, అనిత, రంగమ్మ, వీరాకుమారి, కమలమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**-సిపిఎం నేతలు గుడవర్తి, కేవి రామిరెడ్డి డిమాండ్**

**-రాయగూడెం గ్రామ సిపిఎం కార్యదర్శిగా కొండలరావు ఎన్నిక**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
ఇటీవల కురిసిన వర్షాలు, వరదలలో కొట్టుకు పోయిన పంట పొలాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలలో భాగంగా బుధవారం రాయగూడెం గ్రామం నందు సిపిఎం మహసభ ఆపార్టీ నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం జండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ పంట పొలాలు వరదలలో కొట్టుకు పోయిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంట నష్టం జరిగినరైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు చెప్పారు. వీర తెలంగాణ విప్లవ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగిందని వారు చెప్పారు. నైజాం నవాబుకు, జమీందారులకు, జాగీర్దారులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటం సాగిందన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని, అసమానతలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాడారని వారు చెప్పారు. ఈ విప్లవ పోరాటాన్ని కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం హిందూ, ముస్లీమ్‌ల కొట్లాటగా తప్పుడుగా చూపిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. బిజేపి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మరని వారు చెప్పారు. ఈ సందర్భంగా రాయగూడెం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శిగా లింగనబోయిన కొండలరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మార్తి కొండలరావు, శీలం అప్పారావు, దుగ్గి నర్సింహరావు, దుగ్గి వీరబాబు, పోతనబోయిన బ్రహ్మం, లింగనబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## బోడ లక్ష్మీబాయి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బోడ లక్ష్మీబాయి దశదిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లక్ష్మీబాయి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. బాధిత కుటుంబంను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారికి నేనున్నానంటూ భరోసా



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, బానోత్ నరసింహ నాయక్, బండారు ప్రభాకర్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ధర్మ సోత్ నాగేశ్వరరావు, బోడా శ్రీను, కత్తైర చలపతిరావు. మెడదల మల్లేశం, బోడ ఉపేందర్, బోడా రాంజీ, బోడ శంకర్ బోడ రాంబాబు, ధరావత్ విన్ని బాబు, ధరావత్ మల్లు, భూక్య శ్రావణ్ కుమార్, బాదావత్ లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

**మృతుల చిత్రపటాలకు నివాళ్లు**

*కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. వడ్డుగూడెంలో ఇటీవల మృతి చెందిన బొరిగొరన్ల సురేష్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాసిత్‌నగర్‌లో మృతి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ జర్పల లక్ష్మణ్ మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ముచ్చర్లలో వరికోలు సైదులు కుటుంబాన్ని కూడా పరామర్శించారు. పండితాపురంలో జరిగిన లక్ష్మీబాయి దశదినకర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, మద్దినేని రమేష్‌బాబు, సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, దారావత్ అనురాధ, శ్రీను, భద్రయ్య, సక్కుభాయి, దొడ్ల వేణు, వరికోళ్ళ సైదులు, గుండ్ల రమేష్‌తదితరులు పాల్గొన్నారు.





# హైడ్రా చూపించి సంక్షేమం మరిచారు





**- ఎన్నికల హామీలు వదిలేసి హైడ్రా భూతం చూపి సంక్షేమాన్ని ఆపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వంలో ఉన్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేయాలి**

**- బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందర్‌రావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 – ప్రభాతవార్త: ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తోందని, హైడ్రా అనే భూతం చూపి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేసిందని మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. పాత డిపో సెంటర్ నుంచి భారీ బైక్ ర్యాలీతో పాటు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వరకు ఎంపీని తోడ్కొని రాగా ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ.... ఎంపీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాకే 1,18,000 ఓట్లు ఇచ్చిన జిల్లా ఓటర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హైడ్రా అనేది మంచిదే అయినా ప్రకృతిని ప్రకృతి వనరులని కాపాడటం ప్రభుత్వ లక్ష్యం అని, ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూనే అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వంలో ఉన్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా... కొత్తగూడెం నుంచి కొవ్వూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయడానికి వెంటనే సౌత్ సెంట్రల్ జీఎంతో మాట్లాడి ఈ ప్రాజెక్టు వివరాలు తెలుసుకొని ఈ సర్వే కార్యక్రమం ఎక్కడి వరకు వచ్చిందని వివరాలు తెలుసుకున్నారు. ప్రతీ సోమవారం ఈ కార్యక్రమాన్ని గురించి అప్‌డేట్ తీసుకొని మీ జిల్లా అధ్యక్షుడికి తెలియజేస్తానని వివరించారు. భద్రాద్రి జిల్లా అంటేనే చైతన్యం ఉన్న జిల్లా అని, తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గంలోని 27 వేల ఓట్లు ఇచ్చిన మీకు ప్రతీ బూత్‌కి 200 సభ్యత్వం చేసి అగ్ర భాగాన నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరూ కొత్త పాత అని తేడా లేకుండా ముందుకు సాగి ఈ జిల్లాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అగ్రస్థానంలో నిలబెడతారని ఆ విధంగా అందరూ కలిసి పనిచేయాలన్నారు.

జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలో లేకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి సమస్యలు వచ్చినా కార్యకర్తలు అందరిని కాపాడుకుంటానని, జిల్లాలో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని అన్నారు. ఇందుకు కార్యకర్తలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు జిల్లా ప్రభారి వర్ధన్‌రెడ్డి, సహ ప్రభారి రాజేష్, జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ తాటిపాము ఐలయ్య, మునలయ్య, బైరి నిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు ఐలయ్య, మునలయ్య, బైరి నిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమసింహం పాండురంగాచార్యులు, మునుకు శ్రీనివాసరెడ్డి, బానోత్ విజయలక్ష్మీ, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, గొడుగు శ్రీధర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థినీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తాం

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు, నర్సింగ్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న నర్సింగ్ విద్యార్థినీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని పీఎంహెచ్ హాస్టల్‌ను ఆయన సందర్శించి హాస్టల్లోని పరిసరాలు డార్మెటరీ డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్‌పై ఉందని పిల్లలు సెల్ ఫోన్లు గాని ఇతర మాదకద్రవ్యాలు గానీ వాడకుండా చూడాలని, త్వరలో పీఎంహెచ్ హాస్టల్ శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని, అందుకు అనువైన స్థలం గురించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలోని నర్సింగ్ కాలేజీని సందర్శించి కాలేజీలోని నర్సింగ్ కాలేజీని సందర్శించి కాలేజీలోని పరిసరాలు డార్మెటరీ వంటశాల టాయిలెట్లు బాత్రూంలు తనిఖీ చేశారు. 40 మంది శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విద్యార్థినీలను ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తీసుకురావడానికి ఇబ్బంది కలుగుతుందని దాక్టర్లు పీఓ దృష్టికి తీసుకొని రాగా మరమ్మత్తులో ఉన్న అంబులెన్స్ వెంటనే మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అలాగే కాలేజీలో కరెంట్ సమస్య, లీకేజీలు ఏమైనా ఉంటే రిపేర్ చేయిస్తామని, సెప్టిక్ ట్యాంక్ పెయింటింగ్, కరెంటు, ఆర్వో ప్లాంట్, వాష్ రూమ్ డోర్స్, మెయిన్ గేట్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్‌లకి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తనకు సమర్పించాలని, పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే వంట షెడ్డు కూడా తాత్కాలికంగా బయట ఏర్పాటు చేసుకొని వంట చేయాలని సిబ్బందికి సూచించారు. కాలేజీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఈ హరీష్, టీఏ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య, వార్డెన్లు సుశీల, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రమక్రమంగా తగ్గుముఖం పట్టిన గోదావరి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద మంగళవారం ఉదయానికి ఒక్కసారిగా పెరిగిన గోదావరి బుధవారం ఉదయానికి క్రమంగా తగ్గుముఖం పడుతూ వచ్చింది. సుమారు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహించిన గోదావరి ఉదయం 9 గంటలకు 50.6 అడుగులకు చేరి క్రమక్రమంగా తగ్గుముఖం పట్టి రాత్రి 9 గంటల సమయానికి 47.7 అడుగులకు చేరింది. దీంతో 48 అడుగులు తగ్గి ప్రవహించడంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. మంగళవారం ఉదయం అనతికాలంలోనే రెండువ ప్రమాద హెచ్చరికలను దాటి గోదావరి నది ప్రవహించడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారు. ఇంకా ఎంత పెరుగుతుందోనని మూటముళ్లే సర్దుకునే పనిలో పడ్డారు. పరివాహక ప్రాంతానికి చేరుకున్న అధికారులు ప్రజలకు ధైర్యం చెప్పారు. ఎగువన ఉన్న ప్రాజెక్టు నిండికుండగా మారి గేట్లు ఎత్తడంతో వరద పోటు వచ్చిందని, ఎంత త్వరగా వచ్చిందో, అంతే త్వరగా వెళ్ళిపోతుందని అధికారులు చెప్పడంతో ప్రజలు కొంత ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించడంతో ప్రజలు ఉపశమనం పొందారు. కాగా మంగళవారం ఉదయం గోదావరి పెరిగిన సమయంలో భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరి జలమయం అయ్యింది. దీంతో సుమారు రెండు గంటల పాటు రాకపోకలు స్థంభించాయి. అనంతరం గోదావరి తగ్గుముఖం పట్టడంతో గోదావరి ప్రధాన రహదారి నుంచి వెనక్కి వెళ్లగా రాకపోకలు పునఃరుద్ధరణ అయ్యాయి. కూనవరం రోడ్డులో కొన్ని రహదారులపై నుంచి వరద నీరు ఇంకా తొలగకపోవడంతో ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల నుంచి తెలంగాణకు రాకపోకలు స్థంభించాయి. కాగా నేడు ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మరింత తగ్గే అవకాశం ఉంది.



## మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి**

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్**

ములకలపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు రూ.2500లు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం ములకలపల్లిలో జరిగిన ఐద్వా 8వ మహాసభకు ఆమె ముఖ్య అతిధిగాహాజరై మాట్లాడారు. మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని అన్నారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపుగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి వచ్చాక మహిళలకు భద్రత, భరోసా లేకుండా పోయిందన్నారు. మహిళలు ఉద్యమాల ద్వారా కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ ప్రపంచీకరణ, ఆర్థిక విధానాల నేపథ్యంలో సమస్యల సుడిగుండంలో నెట్టబడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలన ఆదివాసీ మహిళల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అఖిల భారత ప్రజాతంత మహిళాసంఘం రాష్ట్ర 4వ మహాసభలు కొత్తగూడెంలో అక్టోబర్‌లు జరగనున్నాయని వీటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గవీటి సరళ, మందలపు జ్యోతి, వాణి, మేకల అనసూర్య, పాయం అమల, లక్ష్మి, సమ్మక్క, మీనాక్షి, అనిత, సావిత్రి, సమ్మక్క, లీలావతి, రంగమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో రెండవరోజు కేంద్ర బృందం పర్యటన

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఖమ్మం, ఖమ్మం రూరల్ మండ లాల్లో కేంద్ర బృందం పర్యటన గురువారం రెండో రోజు కొనసాగనుంది. ఈ బృందంలో గల ఆరుగురు సభ్యులు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారి కెపి సింగ్, నాయక్‌కుమార్, శివయ్య, జాతీయ రహదా రుల ఎన్‌సి.ఎస్‌కె.కుసుహహ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి అధికారి మేల్‌ఖాన్‌సింగ్, ఎన్‌ఆర్‌ఎస్‌ఎస్ ఎస్‌సి శెట్టివర్ధన్‌రెడ్డిలు పర్యటన చేస్తారు. ఈ బృందం రెండు గ్రూపులు విడిపోయిఉదయం 7.30కు పర్యటన ప్రారంభించనున్నారు. మొదటి గ్రూపు 7.30కు ఖమ్మం పట్టణంలోని భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను, రహదారులను, కొట్టుకు పోయిన సామాగ్రిని పరిశీలించి ఆయా కాలనీ ల్లో బాధితులతో నేరుగా మాట్లాడుతారు. ఉదయం 7.30 నుండి వరసగా పోలేపల్లి, బొక్కలగడ్డ, మోతీనగర్, ప్రకాష్‌నగర్, దంసలాపురం, జలగంనగర్‌లో పర్యటించి జిల్లా కలెక్టర్‌తో చర్చించి తదనంతరం హైదరాబాద్ బయలు దేరుతారు. రెండవ గ్రూపు కూడా ఉదయం 7.30 నుంచి తల్లంపాడు, తనగంపాడు, కస్నాతండ, దానవాయిగూడెం, ప్రకాష్‌నగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించి 11.30కు ముగిస్తారు. తదనంతరం రెండు బృందాలు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు జిల్లా అధికారులు కలిసి తిరిగి ప్రయాణమవుతారు. బుధవారం రాత్రి ఖమ్మంలోని గ్రాండ్ గాయత్రిలో కేంద్ర పర్యటన బృందంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం బస చేస్తారు. వీరు ఉదయం 7.30కు బయలు దేరి బాధితుల వద్దకు వెళ్తారు.

## తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు, జెండా ఆవిష్కరణ.

### సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోత్ రామ్‌చందర్..

**టేకులపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకున్నాము. ఈ సందర్భంగా గుగులోత్ రామ్‌చందర్



మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధుల అమరవీరులను స్మరించు కుంటూ ఈరోజు సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా నిజాం రాచరిక పాలనలో ఎట్టి చాకిరి అంటరా నితనం నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం రాష్ట్ర ప్రజలకు వెంటా డుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యవస్థను కూల్చివేయడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు గ్రామ గ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు సమావేశాలు జండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 21నహైదరాబాదులో జరిగే విలీన దినోత్సవ సభకు మండల గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, అయిత శ్రీరాములు, తేజావత్ మధు, టి.లక్ష్మణ్, కె. సతీష్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

### -సూపర్వైజర్ రమాదేవి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

గర్భిణీలు, కిషోర బాలికలు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్వైజర్ రమాదేవి అన్నారు. బుధవారం ఉప్పుసాక పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఉప్పుసాక ఎస్టీ కాలనీ కొత్తూరు అంగన్వాడీ కేంద్రం నందు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలు, కిశోర బాలికలకు అనీమియా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. తల్లులకు, గర్భిణీ, బాలింతలకు, కిషోర బాలికలకు రక్తహీనత రాకుండా, ఆకు కూరలు, పండ్లు, క్యారెట్, బీట్ రూట్ వంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్వాడీ టీచర్లు లీలావలీ, దీవెనమ్మ, రమణా, రాజేశ్వరి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులను ఆదుకుందాం : ఎమ్మెల్యే

### గంగారంలో విరాళాలు సేకరించిన రజక సంఘం

**సత్తుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

తుఫాను ప్రభావం మూలంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వరద ప్రభావం ముప్పు కారణంగా ఇబ్బంది పడుతున్న వరద బాధితులకు మన ఖమ్మం కోసం మనం అనే నినాదంతో వరద బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు నియోజకవర్గంలోని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో ప్రముఖ వ్యాపార వేత్త, కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి (మధుబాబు) పిలుపు మేరకు గంగారం గ్రామంలోని వీరభద్ర రజక సంఘం ఆధ్వర్యంలో మన ఖమ్మం కోసం మనం అనే నినాదంతో ఖమ్మం వరద బాధితుల సహాయం కోసం ఆటో ద్వారా బియ్యం, బట్టలు, డబ్బులు సేకరించి బుధవారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి,విజయ్ కుమార్‌ల ద్వారా ఖమ్మం వరదబాధితులకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్ర రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి పల్గునుడు, కావేటి అప్పారావు, ఆ సంఘం బాధ్యులు గజవల్లి నాగేశ్వరరావు, నిమ్మటూరి వెంకటేశ్వరరావు, కొండపల్లి రాంజి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి పార్ధీవ దేహాన్ని ముగ్గురు కూతుళ్ళు స్వచ్ఛందంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించిన సత్తుపల్లి వాసులు

**టేకులపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

సత్తుపల్లిలోని జలగంనగర్ వాస్తవ్యులు, భార్య శేషు కుమారి, కూతుర్లు శ్రీమతి ఆర్. అరుణ కుమారి, యస్. సుశీల, ఎ.సుగుణ మరియు ఇతర కుటుంబసభ్యుల సమక్షంలో 10.09.2024 రోజు మరణించిన వారి తండ్రి



గారైన సత్తెనపల్లి వీరభద్రాచారి గారి భౌతిక కాయాన్ని స్వచ్ఛందంగా 11.09.2024న ప్రభుత్వ మెడికల్ కాలేజీకి డెడ్ బాడీని దానం చేశారు. మరణించిన తర్వాత దేహాన్ని కాల్చి పూడ్చడం కన్నా మెడికల్ కాలేజీలకు ఇవ్వడంవల్ల ఎంతో మంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఎనాటమీ డిపార్ట్‌మెంట్ హెడ్ డా॥ దాసరి చంద్రప్రియ గారు, డా॥ అశోక్ గారు మరియు లయన్స్ క్లబ్ సత్తుపల్లి, ఖమ్మం నేత్రనిధి బృందం శ్రీ చిలుకపాటి హనుమంతరావు గారు, పగడాల నాగేశ్వరరావుగారు. పి. హరిప్రసాద్ గారు, యల్. ప్రవీణ్, యం. నాగేశ్వరరావుగారు కుటుంబసభ్యులను అభినందించారు. అదేవిధంగా ఇందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సహకరించిన సత్తుపల్లి లయన్స్‌క్లబ్ నిర్వాహకులు శ్రీదారా కృష్ణారావు గారు మరియు శ్రీ పెనుగొండ రమేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రావుల శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్క మహిళలకు ఉచిత ఆర్‌టిసి పథకం తప్ప మిగతా హామీలన్నీ విఫలమయ్యాయని అన్నారు. రైతులకు ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ రైతులను గందరగోళంలో పడేసిందని అనేక కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. వెంటనే ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలన్నారు. అదే విధంగా రైతుభరోసా ఎకరానికి రూ.15వేలు, భూమిలేని కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని, మహిళలకు రూ.2500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, కేశవరావు, పెనుబల్లి నానారావు, శోభన్‌బాబు, మల్ల సత్యం, వెంకటేష్‌రావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిగా నొప్పుల మాత్రలు వాడొద్దు...

**- యాంటీబయోటిక్స్ అధికంగా వాడితే రక్తకణాలు పడిపోయే ప్రమాదం..**

**- తల్లాడ వైద్యాధికారి రత్న మనోహర్**

**తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

రోగులకు శరీరంలో నొప్పులు ఉన్నాయని అతిగా నొప్పుల మాత్రలను వాడవద్దని తప్పనిసరి పరిస్థితుల్లోనే వాడాలని తల్లాడ మండల వైద్యాధికారి రత్న మనోహర్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు, సీజన్ ప్రభావం వలన జ్వరాలు, ఒంటి నొప్పులు వస్తున్నాయని, జ్వరం రెండు, మూడు రోజులు మాత్రమే ఉంటుందని, ఒంటి నొప్పులు తగ్గడం లేదని రోగులు అధికంగా ఆసుపత్రికి వస్తున్నారన్నారు. నొప్పులు తగ్గడం లేదని రోగులు అధికంగా ఆసుపత్రికి వస్తున్నారన్నారు. నొప్పులు పూర్తిగా తగ్గాలంటే సమయం పడుతు ందన్నారు. కూరగాయల ఆహారం, పండ్లను అధికంగా తినాలని సూచి ంచారు. కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని, బయట దొరికే తిను బండారాలను, ఆహారాలను తీసుకోరాదన్నారు. యాంటీబయోటిక్ మాత్రలు వాడటం వలన రక్తకణాలు పడిపే ప్రమాదం ఉందని, వీటిని అవసరమైతేనే తప్పా లేకపోతే యాంటీబయోటిక్ వాడరాదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పానీపూరి అసలు ముట్టుకోవద్దన్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉంటారని, అవసరమైతేనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి రోజు సమయానుకూలంగా ఆహారం, ప్రతి గంటకు త్రాగునీరు, పండ్లు, ఫలాలు తినడం ద్వారా అధికంగా శక్తి వస్తుందని, దాని ద్వారా ఒంట్లో నొప్పులు తక్కువ సమయంలోనే మటుమాయం అవుతాయని ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ సూచించారు.



## పసుమర్తిని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రధాత, కల్లూరు ముద్దు బిడ్డ, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి



చందర్‌రావును బుధవారం హైద్రాబాద్‌లో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, రాజబోయిన శ్రీను, షేక్ ఈసూబ్, పసుపులేటి శ్రీనివాసరావు, గుమ్మడిదల ప్రవీణ్, షేక్ జానీ, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, తండు రాములు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల మూకుమ్మడి బదిలీలు

**పెనుబల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని 28 మంది కార్యదర్శులను పెనుబల్లి మండలం నుండి ఇతర మండలాలకు మూకుమ్మడి బదిలీలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. వీరిలో జూనియర్ పంచాయితీ కార్యదర్శి, గ్రేడ్ త్రీ, గ్రేడ్ ఫోర్ కార్యదర్శులను బదిలీ చేశారు.

## చిన్నారి సాయి జాహ్నవిని పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి మానవతరాయ్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పాత్రికేయులు పల్లంటి రమేషన కుమార్తె సాయి జాహ్నవి గతి కొద్ది రోజులుగా హైదరాబాద్ ప్రముఖ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతరాయ్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోరుకుంటావని చిన్నారి సాయి జాహ్నవి తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.